www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

కరీంనగర్

గురువారం ○ 31-8-2017

కరువును తరిమికొడతాం..



- జిల్లాను తెలంగాణ ధాన్యాగారంగా మారుస్తాం..
- జూన్ 18కి మిడ్ మానేరుకు ఎల్లంపల్లి నీరు
- రైతు సమన్వయ సమితులతో వ్యవసాయరంగం అభివృద్ధి
- 'ఆంధ్రజ్యోతి'తో మంత్రి ఈటల రాజేందర్

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

6లో



గ్రామస్థులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ పోరు బాట

8లో

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, మంజూరులో జాప్యంపై బీజేపీ పోరుబాట పట్టింది. ఈ విషయంపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కార్యాచరణను రూపొందించింది.. ఇందులో భాగంగా ఆ పార్టీ నాయకులు బుధవారం చిగురుమామిడి మండలం రామంచ గ్రామం నుంచి మండల కేంద్రానికి పాదయాత్ర నిర్వహించారు.. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ప్రతి గ్రామంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి అర్హులైనవారి నుంచి డబుల్ బెడ్‌రూంల ఇళ్ల కోసం దరఖాస్తులు సేకరించి తహసీల్దార్లకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాదయాత్ర సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు డబుల్ బెడ్‌రూంల ఇళ్లను ఆశచూపి అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం దానిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు దక్కే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్



- రామంచ నుంచి రాజధానికి ఉద్యమ కార్యాచరణ...
- అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్
- 12 కిలోమీటర్ల పాదయాత్ర, తహసిల్ కార్యాలయం ఎదుట ఆందోళన



- వివిధ రూపాల్లో అలరిస్తున్న గణనాథులు

మధ్యపేజీల్లో

ఏకదంతాయ విద్మహే...



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

'సీపీఎస్' రద్దుకు ఉద్యమం

- ఏకమవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు
- రేపు సామూహిక సెలవులు, కలెక్టరేట్ ఎదుట ధర్నా

6లో

-కరీంనగర్ టౌన్

'శాతవాహన' ఇన్‌చార్జి వీసీగా చిరంజీవులు

బాధ్యతల స్వీకరణ

-కరీంనగర్ టౌన్

7లో



నిత్యం స్కూల్ బస్సుల తనిఖీలు

● వై. కొండల్‌రావు,
జిల్లా రవాణాశాఖ అధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని స్కూల్ బస్సులను నిత్యం తనిఖీలు చేస్తూ ఫిట్‌నెస్ బస్సులపై కేసుల నమోదు చేస్తున్నాం. ఇతర అవసరాలకు స్కూల్ బస్సులను వినియోగిస్తే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నాం. జిల్లావ్యాప్తంగా 169 స్కూల్ బస్సులు ఉండగా అందులో 30 ఫిట్‌నెస్ లేని వాటిగా గుర్తించాం. అలాగే మరో 26 బస్సులు పనికి రాకుండా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ఆరు నెలలకొకసారి పాఠశాల యజమానులతోపాటు డ్రైవర్లకు శిక్షణ అందిస్తున్నామని జిల్లా రవాణాశాఖ అధికారి వై కొండల్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో స్కూల్ బస్సులు ఎన్ని నడుస్తున్నాయి..?

అధికారి: జిల్లా పరిధిలో 169 స్కూల్ బస్సులు ఉండగా అందులో 26 బస్సులు పనికి రాకుండా ఉండగా 30బస్సులకు ఫిట్‌నెస్ లేకపోవడంతో యజమానులకు నోటీసులు అందించి ఆర్‌సీలను తొలగించాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సులను తనిఖీలు చేస్తున్నారా.. ?

అధికారి : జిల్లావ్యాప్తంగా రోడ్డు రవాణాశాఖ అధికారుల బృందం పర్యటిస్తూ ప్రతివారం స్కూల్ బస్సులను తనిఖీలు చేస్తూ డ్రైవర్లకు సూచనలు, సలహాలు అందిస్తున్నాం. ఆర్‌సీ నిబంధనల ప్రకారం బస్సులో పిల్లలను ఎక్కించుకొని తీసుకపోవడంతో పాటు నిబంధనలను పాటించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎన్ని బస్సులను సీజ్ చేశారు.?

అధికారి : జిల్లాలో కండీషన్ లేని మూడు బస్సులను సీజ్ చేయడంతోపాటు బడిపిల్లల కోసం వినియోగంచే బస్సుల్లో ఇతర అవ సరాల కోసం వినియోగిస్తున్న మరో మూడు బస్సులను పట్టుకొని కేసులు నమోదు చేశాం. దీంతోపాటు రూ.లక్ష 50వేల వరకు జరిమానా విధించాం. 20 బస్సులపై ఓవర్‌లోడ్‌తో పాటు చిన్న కేసులను నమోదు చేసి జరిమానా విధించాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల్లో ఉండాల్సిన నిబంధనలు ఏమిటి.?

అధికారి : స్కూల్ బస్సులల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పరికరాలు అందుబాటులో ఉండాలి. ఫస్ట్‌ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక యంత్రం, రైలింగ్, ఎమర్జెన్సీ ద్వారం, బస్సు చుట్టూ పిల్లల చిత్రాలు అన్ని రకాల ఇండికేటర్లు, లైట్లు, హ్యాండ్‌బ్రేక్‌లతో పాటు విదార్థులు కూర్చునేందుకు సీట్లు ఉండాలి.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల నిర్వహణపై శిక్షణ అందిస్తున్నారా.?

అధికారి : ప్రైవేట్ పాఠశాలల యజమానులు, డ్రైవర్లకు ప్రతి ఆరునెలలకొకసారి శిక్షణ అందించడంతో పాటు బస్సులల్లో ఉండే సౌకర్యాలతో పాటు నడిపే విధానాలపై శిక్షణ ఇస్తున్నాం. ఐదు సంవత్సరాలు అనుభవం ఉన్న డ్రైవర్లనే పెట్టుకునే విధంగా చూస్తున్నాం.

ఉద్యోగ పర్వం

ఆరోగ్య భద్రత



- ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వ అండ
- వెల్‌నెస్ సెంటర్లు మరిన్ని పెంచితే ప్రయోజనం
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాలు
- రీయింబర్స్ కంటే ఉత్తమమైనది..

ఇల్లంతకుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంప్లాయిమెంట్ హెల్త్‌స్కీమ్ (ఈహెచ్‌ఎస్) పథకం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు పెన్షనర్లు, వారి కుటుంబసభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించారు. ఈ హెల్త్‌కార్డులు ఉన్నవారికి కార్పొరేట్ ఆసుపత్రిలో నగదురహితంగా వైద్యం అందిస్తారు. ఈ విధానంపై అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం 2013లో మార్గదర్శకాలు జారీచేసింది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దీనిని మరింత పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉద్యోగ, ఉపా . ధ్యాయ, పెన్షనర్ల వేతనం నుంచి ఎలాంటి రుసుము చెల్లించకుండానే పూర్తినగదు రహిత చికిత్స చేసే విధంగా 26-03-2015న జీవో 24ను తీసువచ్చారు. ఈ విధానంలో మొదట ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించుకోవాలి. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలి. ఈ పథకాన్ని అమలు చేసే బాధ్యతలను ఆరోగ్యశ్రీ హెల్త్‌ట్రస్ట్‌కు ప్రభుత్వం అప్పగించింది. ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారితోపాటు కుటుంబసభ్యులకు ఈ పథకం వర్తించేలా ఉత్వర్వులు జారీ చేశారు. కుటుంబంలో భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగులు అయితే ఒక్కరు మాత్రమే సభ్యులుగా చేరాలి. కుటంబంలోని సభ్యులందరి పేరుమీదుగా కార్డులను జారీ చేస్తారు.



● అన్ని వ్యాధులకు చికిత్స

హెల్త్‌కార్డు పొందిన వారికి ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ కింద అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు చేస్తారు. కార్పొరేట్, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉచి తంగా వైద్యంతోపాటు పరీక్షలు, మందులు ఇస్తారు. ఇందుకు సంబంధించి ఎలాంటి ఆదాయ పరిమితులు లేవు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన ఆరోగ్య భద్రత పథకంపై ఉద్యోగ, ఉపాధ్యాయవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.





వెల్‌నెస్ కేంద్రాల సంఖ్యను పెంచాలి

● కందుకూరి దయానంద్,
ఎస్టీయూ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈహెచ్‌ఎస్ బాగుంది. గతంలో ఉన్న మెడికల్ రీయింబర్స్‌లో కొంత అవినీతికి ఆస్కారంతోపాటు కాలయాపన జరిగేది. నూతన విధానంలో ఇలాంటి అవకాశాలు లేవు. కొత్తగా ఏర్పడిన జిల్లాలలోను వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లయితే సత్వరమే వైద్యం అందే అవకాశం ఉంది. అన్ని సంఘాల పోరాటాల వల్లనే ఈ స్కీం వచ్చింది..

అన్ని ఆసుపత్రులకు వర్తింపజేయాలి

● పొత్తూరి దేవదాస్, బీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



ప్రభుత్వం నిర్ణయించిన ఆసుపత్రులకు కాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రులకు వర్తింపజేయాలి. పథకంలో ఉన్న లోటుపాట్లను సరిచేసినట్లయితే ఉద్యోగులకు బాగా ఉపయోగపడుతుంది. కార్పొరేట్ ఆసుపత్రులు కొన్ని సహకరించడం లేదు. తమ ఆసుపత్రిలో ఈ వైద్యం చేయలేమని పేర్కొంటున్నాయి. అలా కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

కోరుట్ల సాయి ఆలయ సమాచారం



నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20
అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

సెప్టెంబర్ 1న సామూహిక సెలువు దినంగా పాటించాలి

● తెలంగాణ సీపీఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్

జగిత్యాల అర్బన్ : సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు దినంగా పాటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు తెలంగాణ సీపీఎస్ అసోషియేష్ జిల్లా అధ్యక్షులు గంగాధరి మహేష్ పిలుపునిచ్చారు. ఉద్యోగులు వారి వారి డీడీఓలకు, ఉపాధ్యాయులు హెచ్‌ఎంలకు, హెచ్‌ఎంలు ఎంఈఓలకు సెలవుపత్రాలను సమర్పించాలి. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి భద్రత లేకుండాపోయింది. సర్వీసులో ఉండి మరణించిన సీపీఎస్ ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక భరోసా లేకుండా ఉంది. సీపీఎస్ విధానం వల్ల వచ్చే పెన్షన్ అసరా పెన్షన్ కంటే తక్కువగా ఉంది. పనికిరాని ఈ సీపీఎస్‌ను రద్దు చేయాలని రాష్ట్రంలోని 1,20,571 మంది సీపీఎస్ ఉద్యోగులు కోరుతున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా కేంద్రాల్లో జరిగే ఈ ధర్మదీక్షను విజయవంతం చేయాలి.



ఉద్యోగి వాయిస్

పెన్షన్ భిక్ష కాదు..ఉద్యోగుల హక్కు

● టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్

సుభాష్‌నగర్: పెన్షన్ భిక్షకాదు ఉద్యోగుల హక్కు అని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. బుధవారం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్‌జీవో భవన్ నుంచి కలెక్టరేట్ వరకు ఉద్యోగులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సీపీఎస్ పరిధి లోకి వచ్చే ఉద్యోగుల పెన్షన్ షేర్ మార్కెట్ నిర్ణయిస్తే సీపీఎస్‌లోకిరాని (1-9-2004కు ముందు ఉద్యోగంలో చేరినవారు) ఉద్యోగుల పెన్షన్ ప్రభు త్వం నిర్ణయిస్తుందన్నారు. ఎలాంటి భద్రతలేని సీపీఎస్ ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఎలాంటి భరోసా కల్పించదన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్ విధానాన్ని రుద్ద చేసి పాత పెన్షన్ విధానాన్ని అమ లు చేయాలని డిమాండ్ చేశారు.

ధర్నాను విజయవంతం చేయండి

సెప్టెంబర్ 1న భోజన విరామ సమయంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న భారీ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. బైక్ ర్యాలీలో కేంద్ర సంఘం నాయకులు సుద్దాల రాజయ్య గౌడ్, లక్ష్మణ్ రావు, నర్సింహ స్వామి, పట్టణ అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపెల్లి కాళీచరణ్, అమరేందర్ రెడ్డి, లక్ష్మి, శారద, పి శంకర్, సుధీర్ రమేశ్, ఈశ్వర్ ప్రసాద్, హర్మీం దర్, రాజేశ్ భర ద్వాజ్, హర్మీం దర్‌సింగ్, కిరణ్ కుమార్, జవ్వాజి తిరుమల్, ముత్తయ్య, ఒంటెల రవీందర్ రెడ్డి, మామిడి రమేశ్, పోలు కిషన్, పెన్షనర్ల సంఘం నాయకుడు పెండ్యాల కేశవరెడ్డి, లింగయ్య, కిషన్, జోయల్, రవీందర్ రెడ్డి, ప్రవీణ్‌రావు, రాజిరెడ్డి, రాఘవరెడ్డి, మల్లేశం, శ్రీనివా సరావు, నాల్గవ తరగతి ఉద్యో గుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మేకల నర్సయ్య, రామ స్వామి, డ్రైవర్స్ అసో సియేష్ అధ్యక్షుడు మం జిత్ సింగ్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు, టీఎన్‌జీవో నాయకులు

రూ.5,350 పలికిన పత్తి ధర

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.5350 పలికింది. బుధవారం స్థానిక మార్కెట్‌కు 611క్వింటాళ్ల విడి పత్తి, 18క్వింటాళ్లు గోనె సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ.5350, సగటు ధర రూ.5వేలు, నికర ధర రూ.4800లు చెల్లించి ప్రైవేట్ ట్రేడర్స్ పత్తి కొనుగోళ్లు చేపట్టారు.





లాభాల బాటలో కేడీసీసీ బ్యాంకు

● రూ.14.44 కోట్ల నికర లాభం
● చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

కరీంనగర్ టౌన్: కేడీసీసీ బ్యాంకు 2016-17 ఆర్థిక సంవత్సరంలో 963.48 కోట్ల డిపాజిట్లు, 980.79కోట్ల రుణాలను మంజూరు చేసి 14 కోట్ల 44 లక్షల నికర లాభం ఆర్జించిందని, సమష్టి కృషితో బ్యాంకు లాభాల బాటలో నడుస్తోందని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు తెలిపారు. స్థానిక కేడీసీసీబీ సమావేశమందిరంలో బుధవారం జరిగిన బ్యాంకు 96వ మహాజన సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 50శాఖలతో ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నామని, త్వరలోనే కొత్తగా ఆరు శాఖలను విస్తరించనున్నట్లు తెలిపారు. అలాగే 22 బ్యాంకు ఏటీఎం కేంద్రాలను ప్రారంభించి వాణిజ్య బ్యాంకులకు ధీటుగా సేవలందిస్తున్నామని చైర్మన్ చెప్పారు. బ్యాంకు ఉపాధ్యక్షుడు వుచ్చిడి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఆర్థిక సంవత్సరంలో 49 సంఘాలు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను 100శాతం వసూలు చేశాయని ఆయా సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులను అభినందించమని తెలిపారు. ఈసంఘాలకు 50వేల రూపాయల ప్రోత్సాహకం అందించడంతోపాటు సంఘ అధ్యక్షుడు సీఈవోలను, మేనేజర్లు, డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్‌లను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా ఎన్నికైన లోక్‌బాపురెడ్డి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా కె.చంద్రశేఖర్‌రావులను బ్యాంకు చైర్మన్, వైస్ చైర్మన్ రవీందర్‌రావు, మోహన్‌రెడ్డిలు సన్మానించారు. ఈ సమావేశంలో టీస్కాబ్ జీఎం కె.అనంతరావు, డీసీఎంఎస్ చైర్మన్ ఎం.సురేందర్‌రెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు తక్కళ్ళపల్లి రాజేశ్వర్‌రావు, బి.ఇంద్రసేనారెడ్డి, వివిధ సంఘాల అధ్యక్షులు, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





డ్రంకెన్ డ్రైవ్‌లో ఆటో డ్రైవర్‌కు జైలు శిక్ష

కరీంనగర్ క్రైం : మద్యం సేవించి ఆటో నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన ఆటో డ్రైవర్‌కు రెండున్నర నెలల జైలు శిక్షను విధిస్తూ కరీంనగర్ కోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. కరీంనగర్ ట్రాఫిక్ సిఐ ఎస్ సదానందం తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్‌లోని కార్ఖనగడ్డ ప్రాంతానికి చెందిన షేక్ యూసుఫ్(28) కరీంనగర్‌లోని బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఏప్రిల్‌లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి ఆటో నడుపుతూ దొరికిపోయాడు. పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపరిచిన సందర్భంలో మద్యం సేవించలేదని యూసుఫ్ వాదించాడు. దీంతో కేసు వాయిదా పడింది. ఈ కేసులో బుధవారం యూసుఫ్ హాజరుకాగా వాదనల అనంతరం రెండు నెలల 18 రోజుల జైలు శిక్షను విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించారు.





ఎన్ఎస్సీఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

సుభాష్‌నగర్: జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి(ఎన్ఎస్సీఆర్పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ ఉప్పులేటి లక్ష్మణ్ మాట్లాడుతూ సమితి ఆవిర్భవించి 8 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయిని వీరయ్య, బొంకూరి రాములు, కోడూరి పోచయ్య, బడుగు లింగయ్య, కడారి వీరయ్య, నర్సయ్య, పర్శరాములు, అలువాల రవీందర్, గజ్జెల గంగాధర్, కొమ్ముల రాజమల్లయ్య, టి భారతి, గసికంటి శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మండపాల వద్ద పూజలు.. అన్నదానాలు..


మండపం వద్ద అన్నదానం ప్రారంభిస్తున్న మేయర్

కరీంనగర్ కల్చరల్: విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలోని పలు మండపాల వద్ద ఉదయం, సాయంత్రం భక్తులు విశేష పూజలు జరిపారు. అన్నదానాలు నిర్వహించారు. సరస్వతినగర్ వీధి నెంబర్ వన్‌లో నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కె రామస్వామి, పోలు రాజు, కనకయ్య, చొప్పరి శ్రీధర్, పోలు రవి, కోట ఓదెలు, చొప్పరి రాజేశ్, అనిల్, సురేశ్, శివ, ఉమాకాంత్, శ్రీను పాల్గొన్నారు. 4వ డివిజన్ కిసాన్‌నగర్, 9వ డివిజన్ అశోక్‌నగర్, 14వ డివిజన్ ఇందిరానగర్, 40వ డివిజన్ కొత్త లేబర్ అడ్డా ప్రాంతాల్లో నెలకొల్పిన మండపాల్లో మేయర్ రవీందర్‌సింగ్ ప్రత్యేక పూజలు జరిపి అన్నదానాలు ప్రారంభించారు. శివాజీనగర్‌లోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో గణేశ్ ఉత్సవ సమితి, శివాజీయూత్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. సంగెపు శివనాథం, గుండా వరపుత్రయ్య, ఎన్నం లింగయ్య, రాధారపు నర్సయ్య, రంగు సత్యనారాయణ, సంకెపెల్లి నాగేంద్రశర్మ పాల్గొన్నారు. 12వ డివిజన్ శర్మనగర్‌లో మండపం వద్ద అన్నదానం జరిగింది. కార్యక్రమంలో చెల్లోజు హరికృష్ణ, శ్రీనివాస్, రమేశ్, సురేందర్, అనిల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

● భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి సన్నిధిలో సాయిభజన మండలివారు భజనలు, భక్తిపాటలు ఆలపించారు. అంతకు ముందు గణపతికి విశేష పూజలు జరిపారు. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు వై సునీల్‌రావు, అపర్ణ భజన బృందం సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేష్ బాధ్యులు వెంకటయ్య, గౌరిశెట్టి మనోహర్, చీటి రామారావు, సత్యనారాయణ, మనోహర్‌రావు, సహదేవ్, జయసేనారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నగేశ్ పాల్గొన్నారు.

● మార్వాడి మందిర్‌లో అన్నదానం

మార్వాడి మందిర్‌లో మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షుడు లడ్డు ముందడ, సభ్యులు పాల్గొన్నారు.

మెహదీపట్నం, టోలీచౌక్‌లకు బస్సులు నడపాలి

● ఆర్ఎంకు ఎమ్మెల్యే వినతి


ఆర్ఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

టవర్‌సర్కిల్: కరీంనగర్ నుంచి హైదరాబాద్‌లోని మెహిదీపట్నం, టోలీచౌక్ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నడుపాలని ఆర్ఎం చంద్రశేఖర్‌కు బుధవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ నుంచి మెహిదీపట్నం, టోలీచౌక్‌లకు వెళ్లేందుకు బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని ముస్లింలు ఎమ్మెల్యేకు విన్నవించగా ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం ఆర్ఎం చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించగా బస్సును నడిపేందుకుకు ఆర్ఎం ఒప్పుకున్నారు.

పారమితలో జాతీయ క్రీడా దినోత్సవం


ప్రారంభోత్సవంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

కరీంనగర్ స్పోర్ట్స్: మంకమ్మతోటలోని పారమిత పాఠశాలలో జాతీయ క్రీడాదినోత్సవం, విద్యార్థి గృహ(స్టూడెంట్ హైజ్) ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. పారమిత, ఐరిస్ పాఠశాల అధినేత డాక్టర్ ఇ ప్రసాదరావు విద్యార్థులతో క్రీడా స్ఫూర్తి పెంపొందేలా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 750 మంది విద్యార్థులు నృత్యాలను, నాటికలను ప్రదర్శించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అనూకర్‌రావు, వినోద్‌రావు, రశ్మిత, ప్రసూన పాల్గొన్నారు.

సాయి మానేరులో బహుమతుల ప్రదానం


బహుమతులు అందుకుంటున్న మానేరు బాలికలు

కరీంనగర్ స్పోర్ట్స్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంకమ్మతో సాయి మానేరులో రెండు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. సాయంత్రం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారు అనంతరెడ్డి హాజరై బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కడారు సునీతా రెడ్డి, ప్రిన్సిపాల్ సీపీ జాన్సన్, ఈపీటీలు మహేందర్, శివకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి'

సుభాష్‌నగర్: విశ్వకర్మ జయంతిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కాయితోజు బ్రహ్మచారి కోరారు. బుధవారం మంచిర్యాల చౌరస్తాలో గల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి అయితం శ్రీకాంత్, నర్సింగోజు శ్రీనివాస్, మూగల వెంకటాద్రి, శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని నియమించాలని ధర్నా



ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా చేస్తున్న డీవైఎఫ్ఐ కార్యకర్తలు

సుభాష్‌నగర్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం ప్రధాన ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 500 పడకలు గల ఆసుపత్రిలో కేవలం 25 మంది డాక్టర్లు, 70 మంది నర్సులు మాత్రమే వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆసుపత్రిలోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ధర్నాలో జిల్లా ఉపాధ్యక్షుడు జి సూర్యనాయక్, ఎన్ రమేశ్, వినోద్, నరేశ్, సురేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

తిరంగా యాత్రను విజయవంతం చేయండి

● బీజేపీ నగర అధ్యక్షుడు బేతి మహేందర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్: బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నగరంలో నిర్వహించతల పెట్టిన తిరంగా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ నగర అధ్యక్షుడు బేతి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన కేసీఆర్, అధికారంలోకి వచ్చిన తర్వాత విమోచన దినోత్సవాన్ని, అమరవీరుల త్యాగాలను విస్మరించారని, ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారారని ఆరోపించారు. గురువారం ఉదయం 10 గంటలకు సర్కస్‌గ్రౌండ్ నుంచి ప్రారంభమయ్యే తిరంగా యాత్రలో బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బాస సత్యనారాయణలు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని, తెలిపారు. బీజేపీ కార్యకర్తలు, తెలంగాణవాదులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎస్‌యూకు రెగ్యులర్ వీసీని నియమించాలని ధర్నా


ధర్నా చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

గణేశ్‌నగర్: శాతవాహన యూనివర్సిటీకి రెగుల్యర్ వీసీకి బదులు మళ్లీ ప్రభుత్వం ఇన్‌చార్జి వీసీని నియమించినందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎస్‌యూ గేటు ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిరిశెట్టి రాజేశ్‌గౌడ్, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేశ్ మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ వీసీని నియమిచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల రాజు, మారుతి, సాయి, మోహన్, సూర్య, సాయికుమార్, ప్రశాంత్, మనోజ్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

● ఇన్‌చార్జి వీసీకి ఎస్‌యూ జేఏసీ వినతి

యూనివర్సిటీలోని సమస్యలను పరిష్కరించాలని ఎస్‌యూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల నుంచి అడ్మినిస్ట్రేట్ బిల్డింగ్ వరకు విద్యార్థులు ర్యాలీగా వచ్చి ఇన్‌చార్జి వీసీ చిరంజీవులుకు సమస్యల పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మెంచు సందీప్, లింగంపల్లి మహేందర్, మాతంగి సురేష్, కుమారస్వామి, చిలుకల అనిల్, అర్జున్‌కుమార్, ఎన్ ప్రవీణ్, రాహుల్, జూపాక శ్రీనివాస్, శ్రీలత, రోషిణి, స్రవంతి, నవీన్, మమత, రవళి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలి'

కరీంనగర్ టౌన్: 60 సంవత్సరాలు నిండిన అంగన్‌వాడీ ఉద్యోగులకు రిటైర్డ్‌మెంట్ కల్పించి ప్రభుత్వం ఇచ్చేందుకు అంగీకరించిన బెనిఫిట్స్‌ను పెంచాలని అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఏరువ లలితారెడ్డి కోరారు. బుధవారం నగరంలోని జరిగిన అంగన్‌వాడీ ఉద్యోగుల సమావేశంలో ఆమె మాటాడారు. 40 సంవత్సరాలు సేవ చేసిన తమకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్‌ను పెంచాలని కోరుతూ టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో సంఘం ప్రతినిధు లు భాగ్యలక్ష్మి, లక్ష్మి, స్వరూప, అనసూర్య, రమా దేవి, సరోజన, నర్మద, స్వయంప్రభ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు జయ

కరీంనగర్ స్పోర్ట్స్: రాష్ట్రస్థాయి అండర్-11 చదరంగ పోటీలకు జిల్లా కేంద్రంలోని విద్యాధరి పాఠశాల విద్యార్థిని ఎం జయ(5వ) ఎంపికయింది. ఇటీవల జిల్లా యోగా అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో బహుమతి సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికయిందని పాఠశాల ప్రిన్సిపాల్ కె తిరుపతి తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్ జె వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్ జె హరిచణ్, యోగా కోచ్ కె ప్రదీప్‌కుమార్ జయను అభినందించారు.

స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్మీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

కరీంనగర్ క్రైం: నవంబర్ 1 నుంచి 10వరకు కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు కరీంనగర్‌లోని స్వచ్ఛంద సంస్థ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నామని నిర్వాహకుడు వసీం అక్రం ఒక ప్రకటనలో తెలిపారు. 17 సంవత్సరాల 6 నెలల నుంచి 23 యేళ్ల లోపు ఉండాలని తెలిపారు. ఎత్తు 162 సెం. మీటర్లకు తగ్గకుండా ఉండాలని, బరువు 50 కిలోలు తప్పకుండా ఉండాలని పేర్కొన్నారు. శరీర భాగాలపై పచ్చబొట్లు ఉన్నవారు అనర్హులని, ఎంపిక 1.6 కిలోమీటర్లు పరుగుపందెం 5 నిమిషాల 30 సెకన్లలో పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 8499959094, 9701650161, 9866343712 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

అన్ని గ్రామాల్లో శ్మశాన వాటికల నిర్మాణం


ర్యాలీగా వస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీలు


హిందూ శ్మశాన వాటికను ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ


అంతిమ యాత్ర రథం

- మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీలకు ఘనస్వాగతం
- డప్పుచప్పుళ్లు, కోలాట నృత్యాలతో భారీ ర్యాలీ

హుజూరాబాద్: నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో శ్మశాన వాటిక నిర్మాణం చేపడుతామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు.హుజూరాబాద్ పట్టణంలో రూ. కోటి 80 లక్షలతో నూతనంగా నిర్మించిన హిందూ శ్మశాన వాటికను రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కేతిరి సాయిరెడ్డిలు బుధవారం ప్రారంభోత్సవ చేశారు. మొదట హుజూరాబాద్ పట్టణ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద రూ. 50కోట్లతో నిర్మించనున్న సమగ్ర మంచినీటి పథకం, రూ. కోటి26లక్షలతో రైతు బజార్, మోడల్ చెరువు సమీపంలో మినీ ట్యాంక్ బండ్‌లకు వారు శంకుస్థాపనలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ పట్టణంలో పందులు లేకుండా చూడాలని నగరపంచాయతీ పాలకవర్గాన్ని ఆదేశించారు. వారం రోజుల్లో హుజూరాబాద్‌లో 500డబుల్ బెడ్‌రూం ఇళ్లకు శంకుస్థాపన చేస్తామన్నారు.

- మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీలకు ఘనస్వాగతం

హిందూశ్మశాన వాటిక ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్‌రావులకు నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, పాలకవర్గం సభ్యులు ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు వారికి అందజేశారు. అనంతరం డప్పుచప్పుళ్లు, కోలాట నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి శ్మశాన వాటిక వరకు సుమారు రెండు కిలో మీటర్ల వరకు కొనసాగింది. అనంతరం హిందూ శ్మశాన వాటికను ప్రారంభించారు.శ్మశాన వాటికలోని వసతులను పరిశీలించారు. ఇళ్లు లేని వారికి ఈ శ్మశాన వాటిక వారి కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకునే విధంగా అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఆహ్లాదాన్ని పంచే విధంగా హిందూశ్మశాన వాటిక ఉండటంతో నగరపంచాయతీ చైర్మన్ విజయ్‌కుమార్‌ను మంత్రి, ఎంపీలు అభినందించారు.. అనంతరం మూడు వేల మందికి నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, పింగిలి రమేష్, టీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

- అంతిమ యాత్ర రథం బహూకరణ

హిందూ శ్మశాన వాటికకు హుజూరాబాద్ పట్టణానికి చెందిన గందె వీరలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు, ప్రముఖ వ్యాపారుడు గందె శ్రీనివాస్ అంతిమ యాత్ర రథాన్ని విరాళంగా అందజేశారు.ఈసందర్భంగా మంత్రి ఈటల, ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ లక్ష్మణ్‌రావులుగందెశ్రీనివాస్‌ను అభినందించారు. రూ. లక్ష50వేలతో కొనుగోలు చేసిన వాహనాన్ని హిందూ శ్మశాన వాటికకు అందజేసినట్లు ఆయన తెలిపారు.

సకాలంలో గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలి

హుజూరాబాద్ టౌన్: జిల్లాలో గొర్రెల యూనిట్ల కోసం డబ్బులు చెల్లించిన వారికి సకాలంలో గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం స్థానిక సాయిరూప ఫంక్షన్ హాల్‌లో గొర్రెల పెంపకందారుల అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ గొర్రెల యూనిట్ల కోసం 113మంది డబ్బులు చెల్లించారని, వారికి గొర్రెలను అందించాలన్నారు. జిల్లాకు ఎన్‌సీడీసీ కింద రూ. కోటి 86లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో అధికారులు డాక్టర్ విక్రమ్, కిషన్, వెంకటేష్, శ్రీనివాస్, మాధవరావు, జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు ఓదెలుయాదవ్, నాయకులు కొల్వనర్సయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

'విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి'

ఇల్లందకుంట: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ కస్తూరొజు రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో క్రీడ పోటీలను ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో ఎంఈవో విడపు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఎంపీటీసీ రాంస్వరణ్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మయ్యలతో పాటు పీఈటీలు పాల్గొన్నారు.

మత విద్వేషాకారులను కఠినంగా శిక్షించాలి

హుజూరాబాద్: జగిత్యాల జిల్లా కేంద్రంలో వినాయక మండపంలోకి మద్యం సేవించి అసభ్య పదజాలంతో దూషించి దాడి చేసిన ముస్లిం యువకులను కఠినంగా శిక్షించాలని హుజూరాబాద్ బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు జెల్ల సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాడ్గుల ప్రవీణ్‌కుమార్, నల్లా శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి మురికి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సదస్సు విజయవంతం చేయండి

జమ్మికుంట రూరల్: కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మికుల జిల్లా సదస్సు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం మోత్కులగూడెం చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, సురేష్, రాజుకుమారి, రాజయ్య, సుశీల, స్వరూప, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సెక్యూరిటీ గార్డు పోస్టులకు ఇంటర్వ్యూలు

సైదాపూర్: జీ4ఎస్ సెక్యూరిటీ సర్వీస్‌లో 500ల సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలు ఉన్నట్లు కరీంనగర్ గ్రామీణాభివృద్ధి అధికారి, డీఆర్‌డీఏ వెంకటేశ్వర్‌రావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలు పొందుటకు ఈ నెల 31వ తేదీన కరీంనగర్‌లోని ఈజీఎంఎం కార్యాలయం, స్వశక్తి కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల 10వ తరగతి పాసు లేద అంతకు పైన చదివిన 18-35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి, 5.6 అడుగుల ఎత్తు ఉన్న అభ్యర్థులు గురువారం 10గంటలకు తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.ఎంపికైన అభ్యర్థులకు ఈఎస్ఐ, పీఎఫ్, ఇతర అలవెన్స్‌లు ఇస్తారని, 8గంటల డ్యూటీకి రూ.10 వేల జీతం ఇస్తారన్నారు. కష్టపడే వారికి ఓటీ సౌకర్యం కలదని ఆయన తెలిపారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

వీణవంక: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3ఆర్స్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో అశోక్, ఉపాధ్యాయులు రాజనర్సు, దాసారపు ప్రసాద్,దయాకర్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

గౌడ సంఘానికి ఈత మొక్కలు అందజేత

- హుజూరాబాద్ ఎక్సైజ్ సీఐ దుర్గాభవాని

సైదాపూర్: మండలంలోని సోమారం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నాటేందుకు హుజూరాబాద్ ఎక్సైజ్ సీఐ దుర్గాభవానీ 5వేల ఈత మొక్కలను గౌడ సంఘానికి బుధవారం వెన్నంపల్లి నర్సరీలో అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ దుర్గాభవానీ మాట్లాడుతూ గీత కార్మికులు విధిగా ఈత మొక్కలు నాటి పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గౌడ కులస్థులు తిరుపతి, వేను, తిరుపతి, సమ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

అమ్మనగుర్తిలో కుంకుమార్చన

సైదాపూర్: మండలంలోని అమ్మనగుర్తి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా బుధవారం మహిళలు కుంకుమార్చన నిర్వహించారు.ఈసందర్భంగా మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక మండపానికి చేరుకొని కుంకుమ పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువతులు పాల్గొన్నారు..

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ పాదయాత్ర

హుజూరాబాద్ టౌన్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు చేపట్టిన పాదయాత్ర బుధవారం హుజూరాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ హుజూరాబాద్‌లో మినీ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తిరుపతి, రజినీకాంత్, గణేష్, పూజ, విజేత, ఆమని తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని సన్నిధిలో అన్నదానం


వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న భక్తులు

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులు మహాఅన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాలలో నవరాత్రులలో భాగంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లోని మహిళలు కుంకుమార్చనలు చేశారు. నర్సింగాపూర్ గ్రామంలో ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ, పోతిరెడ్డిపల్లిలో విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పంజాల శంకరయ్య, సర్పంచ్ పానుగంటి మధుకర్, రాహుల్‌రెడ్డి, కుమారస్వామి, సర్పంచ్ జడల రమేష్, ఎంపీటీసీ గంగాడి సౌజన్యతిరుపతిరెడ్డి, ఆలయ చైర్మన్ సింగిరెడ్డి వీరారెడ్డి పాల్గొన్నారు.

సైదాపూర్: మండల కేంద్రంలోని వెన్కెపల్లి-సైదాపూర్ విశాల సహకార సంఘం.లి ఆధ్వర్యంలో ఆ సంఘం ఆవరణలో ప్రతిష్ఠించిన గణేషుని బుధవారం పోల్కమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్మించిన మండపం వద్ద మధ్యాహ్నం ఆ సంఘం అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఇలాగే అయిదు రోజులకే నిమజ్జనం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచ్ దొంత సుధాకర్, డైరెక్టర్లు అనగోని శ్రీనివాస్, ఎర్రల శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, రాజేందర్, యువకులు గూళ్ళ విష్ణు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ భారత్

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవ పథకం రెండుయూనిట్ల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ఆవరణ, పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలు, చెత్తచెదారం, ముళ్ల పొదలు తొలగించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి లీల, అధ్యాపకులు సంజీవరెడ్డి, ఆరిఫ్, ఓదెలు, రాజేంద్రం, పాల్గొన్నారు.


పిచ్చి మొక్కలు తొలగిస్తున్న వలంటీర్లు

ఘనంగా సివిల్ రైట్స్ డే

జమ్మికుంట రూరల్: మండలంలోని వావిలాల గ్రామంలో బుధవారం సివిల్ రైట్స్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన తహసీల్దార్ బావు సింగ్ మాట్లాడుతూ గ్రామాల్లో కుల, మతాలకు తావివ్వకూడదని సూచించారు. కార్యక్రమంలో అప్కారి సీఐ అక్బర్ హుస్సేన్, ఎస్ఐ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

హుజూరాబాద్ టౌన్:ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో జాప్యం, ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులను వసూలు చేయడాన్ని నిరసిస్తూ చేసిన బంద్ బుధవారం విజయవంతమైందని ఎన్ఎస్‌యూఐ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోండ్ర నవీన్ తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోండ్ర నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు, దుబాసి బాబు, ప్రతాప రంజిత్, అంతడుపుల పవన్, గాదె శ్రీకాంత్, రాజేందర్, డేవిడ్, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ సాంఘిక్ సమావేశం

హుజూరాబాద్: ఆర్ఎస్ఎస్ సాంఘిక్ సమన్వయ సమావేశం సెప్టెంబర్ 3న సాయిరూప ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు డివిజన్ కార్యవాహ గుంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సహకార్యవాహ, క్షేత్ర బౌద్ధిక్ కాచం రమేష్ హాజరుకానున్నారన్నారు.ధర్మ జాగరణ సమితి, దేవాలయాల పరిరక్షణ సమితి, వినాయక మండపాల యాత్ నాయకులు, శివసేనా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఓటర్ల నమోదులోని లోపాలను సవరించాలి : టీడీపీ

కరీంనగర్ టౌన్: ఓటర్ల నమోదు ప్రక్రియలో జరిగిన లోపాలను సవరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని టీడీపీ డిమాండ్ చేసింది. బుధవారం ఆ పార్టీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్ట నరేందర్, ఆడెపు కమలాకర్, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర సత్యంలు ఆర్డీవో రాజాగౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఓటర్ల నమోదు, పరిశీలన ప్రక్రియను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడంతో అనేక అవకతకవలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. వెంటనే స్పందించి పారదర్శకంగా ఈ ప్రక్రియను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

మహిళల రక్షణ కోసమే షీటీం, హాక్ఐ

● **షీటీం ఇన్‌చార్జి సీఐ బి శ్రీనివాస్‌రెడ్డి**



మాట్లాడుతున్న షీటీం సీఐ శ్రీనివాస్‌రెడ్డి,



పాల్గొన్న విద్యార్థులు

కరీంనగర్ క్రైం: మహిళలు, యువతుల రక్షణ కోసమే షీటీం, హాక్ఐ ఆప్‌లను పోలీసుశాఖ తీసుకు వచ్చిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఇన్‌చార్జి, మహిళారాణా సీఐ బి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. షీటీం, హాక్ఐ ఆప్‌లపై విద్యార్థులకు అవగాహన సదస్సును కరీంనగర్‌లోని వాణిని కేతన్ డిగ్రీ, పిజి కళాశాలలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ మాట్లాడుతూ మహిళలు, యువతులు, విద్యార్థినిలు పోకిరీల వేధింపులపై షీటీంకు ఫిర్యాదు చేయాలన్నారు. హాక్ఐల ద్వారా నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. బాధితుల పేర్లు, ఇతర వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. వేధింపులను ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశాలపై పోలీసు కళాబృందం పాటల రూపంలో ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ లక్ష్మిదీపిక, ప్రిన్సిపాల్ డి వేణుగోపాల్ రెడ్డి, ఎంబిఎ డైరెక్టర్ డాక్టర్ సమత, ఏఓ సరోజ, వైస్ ప్రిన్సిపాల్ హెన్రీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పీఈటీలకు సన్మానం

కరీంనగర్ స్పోర్ట్స్: ప్రొగ్రెసివివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ(పీఆర్‌టీయూ) ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులను, అర్జున అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానించారు. వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో అర్జున అవార్డు గ్రహీత మాదాసు శ్రీనివాసరావును, వాయామ ఉపాధ్యాయులు కొమురోజు కృష్ణ(జడ్పీహెచ్‌ఎస్ నగునూర్), ఎం చంద్రశేఖర్(జడ్పీహెచ్‌ఎస్ గర్షకుర్తి)లను శాలువా, పూలమాల, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చొల్లేటి శ్రీనివాస్, నిగమ కళాశాలల అధినేత గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి వేణుగోపాల్‌రెడ్డి, సంఘ బాధ్యులు, జి శ్రీనివాస్, పి కిషన్, కె వేణుగోపాల్, శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

పండుగల కోసమైనా రోడ్లపై గుంతలు పూడ్చండి

● **టీడీపీ నగర అధ్యక్షుడు కల్యాడపు ఆగయ్య**

కరీంనగర్ టౌన్: నగరంలోని ప్రధాన రోడ్లతోపాటు అంతర్గత రోడ్లన్ని ధ్వంసమయ్యాయని, అనేక చోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, వినాయక నిమజ్జనోత్సవం, బక్రీద్ పండుగల కోసమైనా గుంతలు పూడ్చాలని టీడీపీ నగర అధ్యక్షుడు కల్యాడపు ఆగయ్య డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన నగరశాఖ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం, బక్రీద్ పండుగల కోసమైనా రోడ్ల మరమ్మతు చేపట్టకపోవడం ఆర్‌అండ్‌బీ, కార్పొరేషన్ అధికారులకు సిగ్గుచేటని ఆరోపించారు. నామమాత్రంగా గుంతలు పూడ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా వెంటనే గుంతలను శాశ్వతంగా పూడ్చివేయాలని డిమాండ్ చేశారు. పండుగలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు సందబోయిన రాజేశం, సీలం, హయగ్రీవాచారీ, సాయిల్ల రాజమల్లయ్య, తీగుట్ల రమేశ్, జెల్లోజి శ్రీనివాస్, సదుర్ల ఇందు, ఎరబెల్లి రవీందర్, ఉయ్యాల ఆనందం, మునిరాజ్, పోచమల్లు, మిట్టపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిరంగా యాత్రను విజయవంతం చేయండి

కరీంనగర్ రూరల్: బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరంగా యాత్రను ప్రతికార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ జిల్లా ఇన్‌చార్జి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం మండలంలోని తీగలగుట్టపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి కార్యకర్త తిరంగా యాత్రలలో పాల్గొని సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మెరుగు పర్శరాం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జవ్వాజి రమేశ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌రావు, దుబాల శ్రీనివాస్, అశోక్, రమణారెడ్డి, శేఖర్, తిరుపతి, శ్రీనివాస్, మహేశ్, సుధాకర్, నారాయణ, శేఖర్, సదానందం, రమేశ్, సృజన్ పాల్గొన్నారు.

అఖిల భారత సదస్సు విజయంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పౌరహక్కుల సంఘం నాయకులు

గణేశ్‌నగర్: ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థ(సీడీఆర్‌వో) 2007-2017 సంవత్సరం ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా 2, 3 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న అఖిల భారత సదస్సును విజయవంతం చేయాలని బుధవారం పౌర హక్కుల సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణచౌక్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జీవీవీ ప్రసాద్, ఏనుగు మల్లారెడ్డి, పుల్ల సుచరిత, చుక్కా గంగారెడ్డి, ముస్కుల రఘు, శంకర్ రెడ్డి, మార్వాడి సుదర్శన్, కేశవ రెడ్డి, మిషన్‌రావు, లక్ష్మిరాజం, కే నారాయణ రెడ్డి, వసీం అహ్మద్ పాల్గొన్నారు.

మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభం

కరీంనగర్ రూరల్: మండలంలోని దుర్శేడ్ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను ఎంఈవో చొక్కారెడ్డి ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బుధవారం మండల స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో క్రీడలలో మండల టీమ్‌ను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని, గురువారం బాలికల క్రీడలను నిర్వహించి వారి ప్రతిభ ఆధారంగా ఆయా టీంలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ వేణుమాధవరావు, వార్డు సభ్యులు సంపత్‌రావు, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి కృష్ణ, పాఠశాల హెచ్‌ఎం ఆమోస్, పీడీ శ్రీనివాస్, సౌజన్య, రవికుమార్, సురేష్, అశోక్, శంకర్, టీఆర్‌ఎస్ నాయకులు తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

‘బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి’

కరీంనగర్ రూరల్: మండలంలో ఉన్న ప్రతి బీజేపీ కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని చెర్లబుత్కూర్ గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉరాడి శివారెడ్డి, నాయకులు చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, ప్రశాంత్ రెడ్డి, తిరుమల్‌సింగ్, పర్శరాములు, తిరుపతి యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు బత్తిని నరేష్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

‘ఏఈఈ శ్రీకాంత్ ఆత్మహత్యకు కారకుడైన అధికారిపై చర్య తీసుకోవాలి’

కరీంనగర్ టౌన్: ఆసిఫాబాద్‌లోని విజిలెన్సు, క్వాలిటీ కంట్రోల్‌లో ఏఈఈగా పనిచేసిన దేవి శ్రీకాంత్ ఘటన ఆత్మహత్యకు కారకుడైన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్, డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశాయి. బుధవారం స్థానికజడ్పీ ఆవరణలో కరీంనగర్ ఉమ్మడిశాఖల ఆధ్వర్యంలో ఏఈఈ దేవీ శ్రీకాంత్ మృతి పట్ల నిరసన కార్యక్రమం, సంతాపసభను నిర్వహించారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి మృత్యుంజయం, అబ్దుల్ రహ్మాన్, టి.భూమేశ్వర్, చిన్నయ్య, ఉప కార్య నిర్వహణ ఇంజనీర్లు గణేశ్వర్‌రావు, జనరల్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, కోశాధికారి ప్రవీణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాలకిషన్, జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి పంచాయతీల రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ పీఆర్ అసోసియేషన్ ఎస్సీ,ఎస్టీ అధ్యక్షుడు ఈ.జనార్ధన్, సంఘాల ప్రతినిధులు, సభ్యులు, పీఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీమతి కోల పుష్పలత, భర్త : రఘుపతి, వయస్సు : 35 సం.లు., వృత్తి : గృహిణి , నివాసం ఇ.నెం. 3-7-323/3, వావిలాలపల్లి , కరీంనగర్ గారు రిజిస్ట్రేషన్ జిల్లా సబ్ -రిజిస్ట్రార్ మరియు జిల్లా పరిషత్ కరీంనగర్ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధియందలి వావిలాలపల్లి లోకాలిటి లోని సర్వే నెం. 1305/బి నందలి ప్లాటు యొక్క విస్తీర్ణము 131.50 చ.గజములు అనగా 110.46 చ.మీటర్లులో కల ఈ హద్దులు తూర్పు : కె.రాంగోపాల్ రెడ్డి గారి ప్లాటు, పడమర : అన్నాడి వెంకటమ్మ గారి గృహము నం. 3-7-372/ఎ, ఉత్తరం : 50 ఫీట్ల వెడెల్పు రోడ్డు, దక్షిణం : ఇతరుల భూమి

కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ మెస్సర్స్ శ్రీ రామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి కరీంనగర్ -II వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (07) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియ జేయగలరు.

ఇట్లు సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్ : 9849331558

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ నంది రాకేష్ కుమార్, తండ్రి : పరశురాములు అలియాస్ పరశురాం, వయస్సు : 28 సం.లు., వృత్తి : ప్రైవేట్ ఉద్యోగి, నివాసం ఇ.నెం. 8-5-636, పోచమ్మవాడ, కోతిరాంపూర్, కరీంనగర్ గారు జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయము కరీంనగర్ జిల్లా పరిషత్ కరీంనగర్ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధియందలి పోచమ్మవాడ ఏరియా కోతిరాంపూర్ ప్రాంతానికి చెందిన సర్వే నెం. 739 లోని మొత్తం స్థలము యొక్క విస్తీర్ణము 145.00 చ.గ.లు అనగా 121.88 చ.మీటర్లు గల స్థలములో నిర్మించిన గూనకప్పు కలిగిన ఇ.నెం.8-5-636 గల దాని నిర్మిత వైశాల్యం 871.125 చ.అడుగులు గలది కల ఈ హద్దులు తూర్పు : 15 ఫీట్ల వెడల్పుగల రోడ్, పడమర : కె. రమేష్ గౌడ్ గారి ఖాళీ స్థలము, ఉత్తరం : రెడ్డి మోహన్ గారి ఇల్లు ఇ.నెం. 8-5-637, దక్షిణం : రహెనా సుల్తానా గారి ఇల్లు ఇ.నెం. 8-5-636/ఎ

కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ మెస్సర్స్ శ్రీ రామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి-II కరీంనగర్ వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (07) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియ జేయగలరు.

ఇట్లు సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్ : 9849331558

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

● ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం 64వ ఎస్‌జీఎఫ్ ఆటల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేస్తామని తెలిపారు. నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో పాఠశాల స్థాయి విద్యార్థులకు అవకాశం ఇస్తామని తెలిపారు. ఈ పోటీల్లో మండలంలోని 15 ప్రభుత్వ, 4 ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారు. 14, 17 సంవత్సరాల బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబార క్‌కు సంబంధించిన ఏడు లక్షల 11 వేల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాతంగి లింగయ్య, రాష్ట్ర కమిటి సభ్యుడు జీవీ రామకృష్ణారావు,


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, బెజ్జంకి జడ్పీటీసీలు ఎడ్ల సుగుణాకర్, తన్నీర్ శరత్‌రావు, మాజీ ఎంపీపీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, తహసీల్దార్ కేవీ మహేందర్, ఎంపీడీవో కరక వెంకట్రాంరెడ్డి, మండల విద్యాధికారి మియాపురం మధుసుదనాచారి, పారునంది కిషన్, శాతరాజు యాదగిరి, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

'నేరాలు అదుపు చేయడానికే సీసీ కెమెరాల ఏర్పాటు'

మానకొండూర్: గ్రామాల్లో నేరాలు అదుపు చేయడానికే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని సీపీ కమలాసన్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని కొండపల్కల గ్రామంలో బుధవారం రాత్రి సీసీ కెమరాలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో దొంగతనాలు, దోపిడీలకు గ్రామీణ ప్రజలు బలైపోతున్నారని తెలిపారు. ఒక సీసీ కెమెరాలు 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. సీసీ కెమెరాలు 24 గంటలు పని చేస్తాయన్నారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన స్థానిక ఎస్సై ఇంద్రసేనారెడ్డిని సీపీ అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరిమి పితాంబర్, కరీంనగర్ రూరల్ ఏసీపీ తిరుపతి, తిమ్మాపూర్ సీఐ కరుణాకర్ రావు, మానకొండూర్ ఎస్సై ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీలు సైండ్ల రాజేశ్వరి, జనగామ శంకర్, మానకొండూర్ సింగిల్ విండో అధ్యక్షుడు నల్ల వంశీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నల్లగొండ కొమురెల్లి మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు మాడ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.


సీసీ కెమరాలను ప్రారంభిస్తున్న సీపీ

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

తిమ్మాపూర్: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలంటూ ప్రభుత్వ ఉద్యోగులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం నుంచి టీఎన్‌జీవో, తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమై టీఎన్‌జీవో కార్యాలయం అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు నిరసన బైక్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా టీజాక్ ఎల్ఎండీ యూనిట్ అధ్యక్షుడు మామిడి రమేశ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల పెన్షన్ హక్కును కాలరాస్తున్నాయని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి పోలు కిషన్, టెక్నికల్ అసోసియేషన్ కార్యదర్శి ఇ చంద్రశేఖర్, రేణిచెట్టు శ్రీనివాస్, జయేందర్, వి సత్తయ్య, కొమురయ్య, సందీప్, రవికుమార్, శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంపీపీకి వినతిపత్రం అందజేత

మానకొండూర్: శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండల కో-ఆర్డినేటర్లు స్థానిక ఎంపీపీ మాతంగి లింగయ్య, జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, ఎంపీడీవో కరక వెంకట్రాంరెడ్డిలకు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని వివిధ గ్రామాల కో-ఆర్డినేటర్ల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ పిట్టల సంపత్, వివిధ గ్రామాల కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

శంకరపట్నం: స్థానిక సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్‌కు బుధవారం సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ రాసమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ కో-ఆర్డినేటర్లు వినతిపత్రం అందజేశారు. కో-ఆర్డినేటర్లకు సరైన వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలు చేసి ప్రమాద బీమా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంసీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు కనుగంటి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ కాలువ ద్వారా నీరు విడుదల

తిమ్మాపూర్: గణేశ్ నిమజ్జనం కోసం ఎల్ఎండీ నుంచి కాకతీయ కెనాల్ ద్వారా 100 క్యూసెక్కుల నీటిని నీటి పారుదల శాఖ అధికారులు బుధవారం ఉదయం 10గంటలకు వదిలారు. వదిలిన నీటిని మానకొండూర్‌లోని ముంజంపల్లి వద్ద ఇసుక నింపిన సంచులతో ఆపారు. అక్కడి నుంచి డీబీఎం-2సీ, డీబీఎం-3 ద్వారా మానకొండూర్ చెరువును నింపుతున్నారు. ఈ ప్రక్రియ గణేశ్ నిమజ్జనానికి మానకొండూర్ చెరువులో సరిపడినంత నీటిని నింపుతున్నామని అధికారులు తెలిపారు.

అక్రమ నిర్మాణాన్ని పరిశీలించిన తహసీల్దార్


అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ జయంత్,

గన్నేరువరం: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహం దగ్గర గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా సీసీ రోడ్డుకు అడ్డంగా ఉన్న అక్రమ నిర్మాణాన్ని తహసీల్దార్ జె జయంత్ బుధవారం పరిశీలించారు. రోడ్డుపై అక్రమ నిర్మాణం చేసిన కవ్వంపల్లి రామస్వామిపై మంద బాలవ్వ, రేపాక పోషవ్వ, తదితరులు అధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ మోకా మీదికి వెళ్లి రోడ్డును ఆక్రమించిన నిర్మాణాన్ని తొలగించాలని కవ్వంపల్లి రామస్వామికి సూచించారు. తహసీల్దార్ వెంట సర్పంచ్ జువ్వాడి మన్‌మోహన్‌రావు, ఏఎస్ఐ సయ్యద్ సలీమ్, గిరిదావర్ గడ్డం శంకర్, జాలి లింగారెడ్డి, న్యాత సుధాకర్, వెదిర కొమురయ్య, వెదిర రాజయ్య, గొలల్పల్లి రవి, వీఆర్వో రవిచంద్ర, బూర రామకృష్ణ, తేల్ల భాస్కర్, తదితరులు ఉన్నారు.

గ్రానైట్ క్వారీ రద్దు చేయాలని ధర్నా

గన్నేరువరం: మండలంలోని హన్మాజిపల్లి గ్రామ శివారు పంతుల్ కొండాపూర్‌లో గ్రానైట్ క్వారీని రద్దు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డితో కలిసి దళితులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ 58 దళిత కుటుంబాలకు ఇబ్బంది కలిగించే గ్రానైట్ క్వారీకి అనుమతిని రద్దు చేయాలన్నారు. మానేరు డ్యాంలో సర్వసం కోల్పోయిన బాధితులు 37 సంవత్సరాల నుంచి పశువులను పెంచుకుంటూ ఇక్కడే జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు సేకరించకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు. క్వారీ పనులు మొదలైతే వన్యప్రాణులు గ్రామంలోకి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన చెందారు. అనంతరం తహసీల్దార్ జయంత్‌కు క్వారీని రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శ సురేశ్, జె జీవన్, బోజ రాజు, పర్శరాం, తోటపల్లి చంద్రయ్య, బోజ లక్ష్మి, కాంతయ్య, ఎల్లయ్య, లచ్చయ్య, పురుషోత్తం రాజయ్య పాల్గొన్నారు.


ధర్నా సీపీఎం నాయకులు, దళితులు

బీజేపీ పాదయాత్రకు అనూహ్య స్పందన

చిగురుమామిడి: మండలంలోని రామంచలో బుధవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం నిర్వహించిన పాదయాత్రకు అనూహ్య స్పందన లభించింది. పాదయాత్రకు అన్ని వర్గాల నుంచికుల సంఘాలు, మహిళలు భారీ సంఖ్యలో హజరయ్యారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు అధికంగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో 460 ఇళ్లున్నాయి. అందులో ఎస్సీలు 525, ఎస్టీలు 40, ఓసీ, బీసీ 1,405, మాష్టిన్ 30 కుటుంబాలు ఉన్నాయి. గ్రామానికి అనుబంధంగా నర్సింహుల, అంటుకాల పల్లెలున్నాయి. ఇందులో దాదాపు 250 మంది డబుల్ బెడ్‌రూం ఇళ్లకు అర్హులుగా ఉన్నట్లు అధికారిక రికార్డులు చెబుతున్నాయి. కాగా గ్రామానికి కేవలం 40 ఇళ్లు మంజూరయ్యాయి. ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపి అర్హులందరికి డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలని కోరుతున్నారు.

● ప్రభుత్వం ఆదుకోవాలి..

- మాష్టి సంఘం నాయకుడు దర్శనం శంకర్

దళిత కులానికి చెందిన ఉప కులమైన మాష్టియన్ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి. పూరి గుడిసెల్లో నివసిస్తూ కాలం వెల్లదీస్తున్నాం. మాకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లతో పాటు ప్రభుత్వ పథకాలు చెందేలా చర్యలు చేపట్టాలి.

మిషన్‌భగీరథ పనుల పరిశీలన

చిగురుమామడి: మండలంలోని రేకొండ, చిగురుమామిడి, ఉల్లంపల్లి, బొమ్మనపల్లి గ్రామాల్లో మషన్ భగీరథ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు, పైపులైన్ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ రూహినా తస్సీనా బుధవారం పరిశీలించారు. ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్న పైపులైన్లను పరిశీలించి ఉన్నతాఅధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీపీడబ్ల్యూఎస్ పైపు లైన్ ట్యాంకును పరిశీలించారు. ఆమె వెంట కాంట్రాక్టర్ చాడ శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

శ్రీచైతన్య విద్యార్థికి పురస్కారం

తిమ్మాపూర్: మండలంలోని శ్రీచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలాజికల్ సైన్సెస్‌లో బీటెక్ మూడో సంవత్సరం సీఈసీ విద్యార్థి స్రవంతికి రాజబహదూర్ విజ్ఞాన పరిషత్ పురస్కారంపై శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాజబహదూర్ వెంకటరామారెడ్డి జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ బి వెంకటరెడ్డి ఏర్పాటు చేసిన పురస్కారంగా 1,500 రూపాయలతోపాటు జ్ఞాపికను స్రవంతి గెల్చుకుంది. చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డితోపాటు, డైరెక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కర్రె నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ప్రసాదరాజు, డాక్టర్ ఆర్‌వీఆర్‌కె చలం, నీలిమ, రాఘవేందర్‌రావు, అధ్యాపకులు స్రవంతిని అభినందించారు.

మండల స్థాయి క్రీడా పోటీలు

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించునున్నట్లు రాపెల్లి శ్రీనివాస్ మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి అంతడపుల శ్రీనివాస్‌లు బధవారం తెలిపారు. 14సంవత్సరాలలోపు 17సంవత్సరాలోపు విద్యార్థులు పోటీలకు అర్హులన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు హాజరు కావాలని కోరారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, జట్లను ఎంపిక చేస్తామని తెలిపారు.

శంకరపట్నం చేరుకున్న ఎస్‌ఎఫ్ఐ పాదయాత్ర

శంకరపట్నం: మండల కేంద్రమైన శంకరపట్నంకు బుధవారం ఎస్‌ఎఫ్ఐ పాదయాత్ర చేరుకుంది. ప్రభుత్వ విధానాల అమలులో జాప్యంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

మానకొండూర్: ప్రియా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో మానకొండూర్ పాల ఉత్పత్తిదారుల పిల్లలకు సంస్థ డైరెక్టర్ రామ్మోహన్‌రావు బుధవారం ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన బొగ్గుల సుప్రియ, కొత్తకొండ నవీన్, యండీ సునేహాలకు రూ. 800 చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏజెంట్ గోలి భగవాన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు కోటేశ్వర్, విక్రం, రైతులు పాల్గొన్నారు.

కరువును తరిమికొడతాం...

● కరీంనగర్ జిల్లాను తెలంగాణ ధాన్యాగారంగా మారుస్తాం.. ● 'ఆంధ్రజ్యోతి'తో మంత్రి ఈటల రాజేందర్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

'రైతులను సంఘటితశక్తిగా తీర్చిదిద్ది వారి తలరాతలు మార్చేవిధంగా వ్యవసాయరంగాన్ని అభివృద్ధిపర్చనున్నాం.. రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థే వ్యవసాయాధారితంగా ఉన్నది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటేనే పేదరికం పోయి అందరూ బాగుంటారు.. రైతు సమన్వయ సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయదారుల్లో ఉన్న అభద్రత భావాన్ని దూరం చేస్తాం.. కొత్తగా నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలతో కరీంనగర్ వాటర్‌హబ్‌గా, తెలంగాణ ధాన్యాగారంగా మారబోతున్నది.. గోదావరి నదికి ఇరువైపులా లిఫ్టులను ఏర్పాటు చేసి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రతి ఎకరానికి సాగునీరందిస్తాం.. ఆత్మహత్యలు లేని జిల్లాగాతీర్చిదిద్దుతాం..' అని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో రైతు సమన్వయ సమితిలను నియమించేందుకు బాధ్యులుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కరీంనగర్ వ్యవసాయరంగం తన రూపురేఖలు మార్చుకొని పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనున్నదని, రైతుల తలరాతలు మారనున్నాయని చెప్పారు. ఆయన వెల్లడించిన వివరాలు...



● కాళేశ్వరం వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టులో అంతర్భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల వద్ద బ్యారేజీలు, ఇప్పటికే ఉన్న ఎల్లంపల్లి, ఎగువన నిర్మించే సదర్‌మాట్ బ్యారేజీతో గోదావరి ఎస్సారెస్పీ దిగువ వరకు 150 కిలో మీటర్ల మేర సజీవంగా ఉంటుంది. కరీంనగర్ జిల్లా ఈ ప్రాజెక్టుతో వాటర్‌హబ్‌గా మారి తెలంగాణ ధాన్యాగారంగా నిలుస్తుంది. జూన్ 18 నాటికి మిడ్ మానేరుకు ఎల్లంపల్లి నీరు రాబోతున్నది.

● గోదావరి నదికి ఇరువైపులా స్థానికంగా లిఫ్టులు ఏర్పాటు చేస్తాం. దీని ద్వారా పరివాహక ప్రాంతంలో ఉన్న మంథని, రామగుండం నియోజకవర్గాల్లోని బీడు భూములే కాకుండా ఆదిలాబాద్ జిల్లాలోని వేలాది ఎకరాలకు స్థానికంగా నీరందిస్తాం. ప్రతి ఎకరాకు నీరందించేలా ప్రణాళికలు రూపొందిస్తాం.

● రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయాధారితంగా ఉన్నది. ప్రజల జీవితాలు కూడా వ్యవసాయంతో ముడిపడి ఉన్నాయి. పార్టీలు, పాలకులు మారినా రైతుల జీవితాలు సమగ్రంగా అభివృద్ధి చెందలేదు. వారిలో నిరాశ, నిస్పృహలు పెరిగి ఆత్మహత్యలకు దారితీస్తున్నవి. రైతులు అసంఘటితశక్తిగా ఉండడంతో సమస్యలు పరిష్కరించుకోలేకపోయారు.

● తెలంగాణ ప్రభుత్వం రైతులను సంఘటితశక్తిగా తీర్చిదిద్దాలనుకుంటున్నది. రైతులకు ఏ రకమైన సాయం అందిస్తే వారి జీవితాలు మెరుగవుతాయని ఆలోచించి వాటిని గుర్తించి ఆ దిశగా ప్రణాళికలు రూపొందించింది. మొదటగా 17 వేల కోట్ల రుణమాఫీని చేసి వారిని రుణ విముక్తులుగా మార్చింది.

● రెండోదిగా కరెంట్ సమస్యను పరిష్కరించింది. మోటార్లు కాలిపోయే అరకొర కరెంట్ స్థానంలో 24 గంటలపాటు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నది.

● మూడోదిగా ఎరువులు, విత్తనాల కోసం పోలీస్ స్టేషన్ల వద్ద నిలబడి కూపన్లు తీసుకొని వాటిని సమకూర్చుకునే పరిస్థితిని నివారించి ఎరువులు, విత్తనాలను సకాలంలో అవసరమైన స్థాయిలో అందుబాటులో ఉంచింది.

● నాలుగో చర్యగా ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులకు ఎకరాకు నాలుగు వేల చొప్పున ఏడాదికి ఎకరాకు ఎనిమిది వేల రూపాయలు పెట్టుబడిగా అందించాలని నిర్ణయించింది. కనీస మద్దతు ధరకు పంటలు అమ్ముకునేందుకు వీలు కల్పించింది. ధరలేని సమయంలో పంటలు నిల్వ చేసుకునేందుకు 12 లక్షల మెట్రిక్ టన్నుల గోదాంలను నిర్మించింది. దళారుల ప్రమేయం లేకుండా పండిన పంటలను అమ్ముకొనే విధంగా మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపర్చింది. ఈ చర్యలు తీసుకున్నా ఇంకా రైతుల్లో ఎక్కడో అభద్రత భావం వెంటాడుతున్నది. అందుకే వారిని సంఘటితశక్తిగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది.

● రైతు సమన్వయ కమిటీలు వేసి ఏ పంటలు వేయాలి, ఎంత వేయాలి, ఎక్కడ అమ్ముకోవాలో, ఎంతకు అమ్ముకోవాలో నిర్ణయించుకునే అధికారం వారికే కట్టబెట్టాలని నిర్ణయించింది. ఈ కమిటీలను అలంకారప్రాయంగా కాకుండా గురుతర బాధ్యత ఉన్న కమిటీలుగా తీర్చిదిద్దాలనుకుంటున్నది.

● జిల్లా, మండలాల్లో 24 మందితో, గ్రామస్థాయిలో 15 మందితో, రాష్ట్రస్థాయిలో 42 మందితో రైతు సమన్వయ కమిటీలు వేయనున్నాం. వీరికి బడ్జెట్ నుంచి 500 కోట్ల రూపాయల సీడ్ మనీ అందిస్తున్నాం. మార్కెట్లో ధరల స్థిరీకరణ కోసం వీటిని వినియోగిస్తారు. ఈ డబ్బుకు అదనంగా 6 వేల కోట్ల రూపాయల బ్యాంకు గ్యారంటీ కూడా సమకూర్చనున్నాం. మొత్తంగా రైతు సమన్వయ కమిటీల ద్వారా 6500 కోట్ల రూపాయల సాయం రైతులకు అందుతుంది. ఈ నిధులతో ఎరువులు, విత్తనాలు సమకూర్చుకొని పంటలను కాపాడుకొని వాటిని తమకు నచ్చిన ధరకు అమ్ముకొని రైతులు ఆర్థిక శక్తిగా ఎదిగే అవకాశం కలుగుతుంది.

● రైతు సమన్వయ కమిటీల్లో మూడో వంతు మహిళా రైతులకు రిజర్వ్ చేశాం. అన్ని కులాల వారికి ఇందులో ప్రాధాన్యం ఉంటుంది. జిల్లా కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారు. వ్యవసాయశాఖ అధికారులు సహాయకులుగా ఉంటారు. పంటల కాలనీలు ఏర్పాటు చేయడం, ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం, ధరలు నిర్ణయించడం మొదలగు నిర్ణయాలలో ఈ సమన్వయ కమిటీలు కీలకంగా నిలుస్తాయి.

● గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటే అందరూ బాగుంటారు. పేదరికం దూరమవుతుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల ద్వారా రైతులు బాగుపడతారు. మరోవైపు వారి పిల్లలు అభివృద్ధి చెందేందుకు విద్యా, వైద్య రంగాల్లో ఖర్చులు తగ్గిస్తున్నాం.

ప్రజలు మెచ్చేలా పని చేయాలి

● మంత్రి ఈటల రాజేందర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

హుజూరాబాద్: ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ప్రజలు మెచ్చేలా పని చేసినప్పుడే ప్రభుత్వానికి గుర్తింపు వస్తుందని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం 70 కోట్ల రూపాయలతో నిర్మించే సమగ్ర మంచినీటి పథకం, రైతు బజార్, చెక్‌డ్యాం, మోడల్ చెరువులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం సాయిరూప ఫంక్షన్ హాల్‌లో నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ ఇచ్చిందన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్, తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో శ్మశానవాటిక ఉండాలనే ఉద్దేశంతో నిధులు కేటాయిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల వరకు మట్టి రోడ్లు లేకుండా చేస్తామన్నారు. . హుజూరాబాద్‌లో రూ. కోటి ఎనభై లక్షలతో నిర్మించిన హిందూ శ్మశానవాటిక జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇందుకు కృషి చేసిన నగర పంచాయతీ చైర్మన్ విజయ్ కుమార్‌ను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎంపీపీ వొడితెల సరోజనాదేవి, జడ్పీటీసీ సరోజన, మార్కెట్ చైర్మన్లు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, పింగిలి రమేష్, తాళ్లపెల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.

త్వరలో వజ్ర బస్సులు

హైదరాబాద్ సిటీ: ఆర్టీసీ వజ్ర మినీ బస్సులను త్వరలో కరీంనగర్‌కు ప్రారంభించనుంది. దిల్‌సుఖ్‌నగర్, కేపీహెచ్‌బీ, మియాపూర్‌ల నుంచి కరీంనగర్‌కు వజ్ర బస్సులు నడిపేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

● **మొబైల్ యాప్‌తో టికెట్ల బుకింగ్...**

వజ్ర బస్సుల్లో టాబ్‌లు బిగించారు. జీపీఎస్‌తో అనుసంధానం చేయడంతో బస్సులో టికెట్లు రిజర్వు చేసుకున్న ప్రయాణికులు బస్సు కదిలికలను తెలుసుకోవచ్చు. ఈ యాప్‌తోపాటు ఆర్టీసీ వెబ్ సైట్‌లో కూడా ముందస్తుగా టికెట్లు బుక్‌చేసుకోవచ్చు. టికెట్లు రిజర్వు చేసుకున్న వెంటనే ప్రయాణికులకు మొబైల్ ఫోన్‌కు ఎస్‌ఎంఎస్ అలర్ట్, ఈ మెయిల్‌కు మెసేజ్ వస్తుంది. బస్సు బయలుదేరడానికి 30 నిమిషాల ముందు వరకు యాప్‌ద్వారా రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. సీట్లు ఖాళీ ఉంటే మార్గమధ్యలో ఎక్కిన ప్రయాణికులకు డ్రైవర్ ట్యాబ్ ద్వారా టికెట్లు ఇచ్చేవీలుంటుంది. వజ్ర బస్సుల్లో పెద్దలకు హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు 310 రూపాయలు చార్జీగా నిర్ణయించారు.

ఉపాధ్యాయ సంఘాలతో డీఈవో సమావేశం

కరీంనగర్ టౌన్: ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో బుధవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి పి రాజీవ్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల డీఈవోపై ఆరోపణల చేసిన నేపథ్యంలో ఆయన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి దాదాపు రెండున్నర గంటలపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానంగా జిల్లా సైన్స్ అధికారి పోస్టుకు స్కూల్ అసిస్టెంట్‌లు కూడా అర్హులైనప్పటికి హైస్కూల్ హెచ్‌ఎంలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పత్రికా ప్రకటన చేయడం, డీసీబీ అసిస్టెంట్ సెక్రటరీ నియామకం, జిల్లా ఉమ్మడి బోర్డు పరీక్షా ఫీజును పెంచడం, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల క్రీడల నిర్వహణ కోసం జిల్లాకు విడుదల చేసిన 77 లక్షల ఖర్చుల వివరాలను వెల్లడించకపోవడం, ఇతర సమస్యలపై డీఈవో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు నిబంధనల మేరకు వివరాలు ఇచ్చినట్లు తెలిసింది. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఈరోజు జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలకు సంబంధించిన మినిట్స్‌ను తమకు ఇవ్వాలని, ఎస్‌జీఎఫ్ నిధుల వెచ్చింపునకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. డీఈవో సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు జాలి మహేందర్‌రెడ్డి, కటకం రమేశ్, గడ్డం అశోక్, వెంకటరమణారెడ్డి, పి.వేణుగోపాల్‌రావు, కోహెడ చంద్రమౌళి, చెల్పూటి శ్రీనివాస్, రాజయ్య, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నట్లు తెలిసింది.

హరితహారం లక్ష్యాన్ని అధిగమించాలి

● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమంలో వేగాన్ని పెంచి జిల్లా లక్ష్యాన్ని అధిగమించడానికి జిల్లా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు ఎంపీడీవోలతో హరితహారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఈ నెల చివరి వరకు లక్ష్యం సాధించాలని కలెక్టర్ అన్నారు. మండలాలకు నిర్ణయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటడానికి అంచనాలు తయారు చేయాలని, నాటిన మొక్కలకు వెంటనే జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంత వరకు నాటిన మొక్కలన్నింటికి వారం రోజుల్లో జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇళ్లలో పూలు, పండ్ల మొక్కలు ఎన్ని కావాల్సిన తెప్పించి ఇస్తామని వాటిని ప్రజల భాగస్వామ్యంతో నాటించి రక్షించే ఏర్పాటు చేయాలని సూచించారు. రైతుల పొలాల గట్లపైన నాటడానికి టేకు మొక్కలు సరఫరా చేస్తామని తెలిపారు. రైతులను ప్రోత్సహించి ఎక్కువ మొక్కలు నాటే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా నాటిన మొక్కలపై సమీక్షించారు. హార్టికల్చర్ అధికారులు, ఏపీవోలు వచ్చేవారం సమావేశానికి వచ్చేటప్పుడు నర్సరీల్లో ఎన్ని మొక్కలు ఉన్నాయో వివరాలు తెలుసుకొని రావాలని ఆదేశించారు. గ్రామాల్లో మిగిలిపోయిన వ్యక్తిగత మరుగుదొడ్లను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాలపై, అన్ని పాఠశాలల భవనాలపై మరుగుదొడ్ల వినియోగంపై బొమ్మలతో చిత్రాలను వేయించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఓడీఎఫ్ ఉత్సవాలు మండలాల్లో నిర్వహించుకోవాలని, వెంటనే యూసీలను సమర్పించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు హ్యాండ్‌వాష్‌పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అక్టోబర్ 15న గ్లోబల్ హ్యాండ్‌వాష్ ప్రారంభించే ముందుగా విద్యార్థులలో వ్యక్తిగత పరిశుభ్రతపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించాలని సూచించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రజలు వంద శాతం వినియోగించుకొనేలా అవగాహన పెంపొందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, డీఆర్‌డీవో వెంకటేశ్వర్‌రావు, ఆర్డీవోలు రాజాగౌడ్, హార్టికల్చర్ ఏడీ శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి రాజేశం, ముఖ్య ప్రణాళికాధికారి సుబ్బారావు, మెప్మా పీడీ పవన్‌కుమార్, ఎంపీడీవోలు, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సీపీఎస్ రద్దుకు ఉద్యమం

కరీంనగర్ టౌన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమాలకు సిద్ధమయ్యాయి. సీపీఎస్‌తో తమకు రక్షణ లేదని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగి మరణిస్తే సదరు వారి కుటుంబానికి పెన్షన్ కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఈ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలోని 12,238 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సీపీఎస్ పరిధిలోనే వారు కాగా, కరీంనగర్‌లోనే 3,432 మంది ఉద్యోగులున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఉద్యోగుల్లో 50 శాతం మేరకు సీపీఎస్ పరిధిలోకి రావడంతో వీరంతా ఆందోళనను తీవ్రతరం చేశారు.

● **రేపు సామూహిక సెలవు**

సీపీఎస్ అమల్లోకి వచ్చిన సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవులు పెట్టి నిరసన తెలపాలని, కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలను చేపట్టాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వేర్వేరుగా పిలుపునిచ్చాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి సంబంధించిన ఈ అంశంపై కలిసికట్టుగా ఉద్యమించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయా సంఘాల ప్రతినిధులు సీపీఎస్ రద్దు ఆందోళన కార్యక్రమాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించాలని తీర్మానించాయి. బుధవారం కరీంనగర్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సంయుక్తంగా భారీ ర్యాలీ నిర్వహించాయి. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని, సామూహిక సెలవులు పెట్టి నిరసనలో పాల్గొనాలని జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని సంఘాలు సంఘీభావం ప్రకటించడంతో ఆందోళన ఉధృతంగా సాగే అవకాశముంది.

శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా చిరంజీవులు

కరీంనగర్ టౌన్: శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్స్‌లర్‌గా టి.చిరంజీవులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ మెట్రో పాలిటిన్ డెవలప్‌మెంట్ అథార్టీ కమిషనర్‌గా కొనసాగుతున్న చిరంజీవులును ఇన్‌చార్జి వైస్‌ఛాన్స్‌లర్‌గా ప్రభుత్వం నియమించడంతో ఆయన బుధవారం యూనివర్శిటీలో రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి నుంచి బాధ్యతలను స్వీకరించారు. అయితే మూడేళ్ళుగా ఇన్‌చార్జీ పాలన కొనసాగుతుండటంతో విద్యావేత్తలు, విద్యాభిమానులు, విద్యార్థులు పూర్తిస్థాయి వీసీని నియమించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మళ్ళీ ఇన్‌చార్జీ వీసీగా నియమించడంపై విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి వీసీ లేకపోవడంతో శాతవాహన యూనివర్సిటీలో అభివృద్ధి కుంటుపడుతుందని, కొత్త కోర్సుల ఏర్పాటు, ఖాళీల భర్తీ, ఇతర సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇన్‌చార్జీ వీసీగా బాధ్యతలను స్వీకరించిన చిరంజీవులను యూనివర్సిటీ రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి, ఇతర అధ్యాపకులు,ఉద్యోగులు కలిసి అభినందనలు తెలిపారు.

ఎరుకల యువకులు అన్నిరంగాల్లో ముందుకు సాగాలి

- ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్
- జిల్లా స్థాయి ఎరుకల కబడ్డీ పోటీలు ప్రారంభం



పోటీల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల

కరీంనగర్ స్పోర్ట్స్: ఎరుకల యువకులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ఎరుకల విద్యార్థి, యువజన సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి ఎరుకల యువకుల కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల గిరిజనుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి, అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. అనంతరం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఇల్లంకుంత జడ్పీటీసీ సిద్ధం వేణు,రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి, ఉపాధ్యక్షుడు తిరుపతి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సార్ల అంజనీ ప్రసాద్, రెవెల్లి అనిల్, కెమసారం అనిల్, బిజిలి జంపి, రవి, తిరుపతి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

టీచర్లు మందలించారని.. పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం:మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... కోజన్ కొత్తూర్ గ్రామానికి చెందిన తోట సాత్విక(14) అలియాస్ సోని అనువిద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. బుధవారం పాఠశాలకు వెళ్లిన సాత్వికను ఓ ప్రేమ వ్యవహారంపై సంబంధించి ముగ్గురు ఉపాధ్యాయులు ప్రశ్నించి మందలించినట్లు సమాచారం. దీంతో మనస్థాపం చెందిన సాత్విక సాయంత్రం ఇంటికి వచ్చి ఇంట్లోని దూలానికి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఎస్ఐ రామ్ నాయక్ సంఘ టన స్థలాన్ని సందర్శించి పరిశీలన జరిపారు. కాగా సాత్విక ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై పోలీ సులు ఆరా తీస్తున్నారు.



రోధిస్తున్న కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్లో మృతి చెందిన సాత్విక)

వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ దాడి

- ఇద్దరు విటులు, నిర్వాహకురాలి అరెస్టు

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో గల ఒక ఇంట్లో వ్యభిచారం నడిపిస్తున్నారనే సమాచారం మేరకు కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం దాడి చేసి ఇక నిర్వాహకురాలిని, ఒక యువతి, ఇద్దరు విటులనుఅదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో కాళిదాసు అనసూర్య యువతులను తీసుకొచ్చి వ్యభిచారం నడిపిస్తున్నారన్నసమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసింది. ఈ దాడిలో వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తికి చెందిన ఒక యువతితోపాటు ఎల్ఎండీ కాలనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎండీ నవీద్‌ఖాన్, కరీంనగర్‌లోని శేషమహల్‌కు చెందిన ఇమ్రాన్‌ఖాన్ అనే ఇద్దరు విటులు పట్టుబడ్డారు. ఈనలుగురిని కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పట్టుబడిన యువతికి కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం సధార్‌హోంకు తరలించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

చేయని నేరానికి దుబాయ్‌లో జైలు పాలు

- మూడేళ్లుగా జైలులోనే మగ్గుతున్న కన్నాపూర్‌వాసి
- క్షమాభిక్ష పెట్టాలంటూ కుటుంబ సభ్యుల వేడుకోలు
- దుబాయ్‌లో 803 మంది ఖైదీలకు క్షమాభిక్ష



రోదిస్తున్న నరేష్ భార్యా పిల్లలు, తల్లి (ఇన్‌సెట్లో నరేష్)

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఉన్న ఊరిలో ఉపాధి తగ్గడం, కుటుంబ భారం పెరగడంతో స్థానికంగా ఆదాయ వనరులు పెంచుకునే అవకాశాలు లేక అప్పు చేసి దుబాయ్ వెళ్తే అక్కడ చేయని నేరానికి జైలులో పడ్డాడు. దాదాపు రెండేళ్లకు పైగా జైలు జీవితం గడుపుతున్నాడు. జగిత్యాల మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన మోటం నరేష్ ఆర్ఎంపీ వైద్యునిగా పనిచేస్తుంటారు. ఈయనకు భార్య లక్ష్మితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఊరిలోనే ఆర్ఎంపీ వైద్యునిగా పని చేసుకునే ఆయనకు ఉపాధి తగ్గుతూ వచ్చింది. కూతురు, కుమారుడు పెరిగి పెద్దవారు అవుతుండటంతో వేరే పని చేసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. అదే సమయంలో ఆయన అనారోగ్యం బారిన పడ్డాడు. పలుచోట్ల చికిత్సలు చేయించుకోవడంతో కాస్త మెరుగుపడింది. దీంతో ఆయన అప్పు చేసి దుబాయ్ వెళ్లాడు. కొన్నాళ్లకు అక్కడ అనారోగ్యం బారిన పడ్డాడు. ఇంటికి ఫోన్ చేసి గతంలో వాడిన మందులు పంపాలంటూ సూచించాడు. దీంతో ఆయన భార్య లక్ష్మి దుబాయ్‌కు మందులు పంపింది. ఎప్పటిలాగే మందులు వేసుకుంటుండగా, అక్కడ రవి అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు కాళ్ల నొప్పులు ఉన్నాయని, గోలీలు ఇవ్వాలంటూ పేర్కొనడంతో తన వద్ద ఉన్న గోలీలు ఇచ్చాడు. దానిని ఫోటోలు తీసి అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు నరేష్‌ను అరెస్టు చేసి డ్రగ్స్ అమ్ముతున్నావంటూ జైలులో పెట్టారు. దాదాపు రెండేళ్లుగా ఆయన అక్కడే జైలు జీవితం గడుపుతున్నారు. దీంతో ఆయనపై ఆధారపడిన కుటుంబసభ్యులు బిక్కుబిక్కుమంటున్నారు. అయితే నరేష్‌పై డ్రగ్స్ అమ్ముతున్న కేసు మోపడంతో అక్కడి కోర్టు నరేష్‌కు 24 ఏళ్ల జైలు శిక్ష విధించిందని ప్రవాస కార్మిక నాయకుడు కడార్ల రంజిత్ కుమార్ పేర్కొన్నారు. ఆయన ఇప్పట్లో వచ్చే అవ కాశం లేకపోవడంతో భారత కౌన్సలేట్‌కు, ప్రధాన మంత్రికి కూడా విన్నపాలు చేశామని తెలిపారు. 2014, డిసెంబర్ 22 నుంచి భారత కౌన్సులేట్‌తో సంప్రదింపులు చేస్తున్నామని, అయినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. నిజానికి 2011లో ఖైదీల బదిలీ ఒప్పందం జరిగినప్పటికీ అది అమలుకు నోచుకోవడం లేదు. ఒక వేళ ఒప్పందం అమలైతే నరేష్‌ను హైదరాబాద్ జైలుకు తరలించే వెసులుబాటు ఉంటుంది. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ పట్ల తెలంగాణ ప్రభుత్వం మానవత్వంతో వ్యహరించాల్సిన అవసరం ఉంది. అబుదాబి ప్రెసిడెంట్ షేక్ ఖలీఫా బిన్ జాహెద్ అల్ నహియాన్ ఇటీవల ఈద్ అల్ ఆదా సందర్భాన్ని పురస్కరించుకుని 803 మంది ఖైదీలకు క్షమాభిక్ష అందించారు. వీరంతా జైలు శిక్ష అనుభవిస్తున్నవారు. ఆయా ఖైదీలకు సం బంధించి సెటిల్‌మెంట్లు, ఆర్థిక పరమైన విషయంపై ఖలీఫా వివిధ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు అందించారు. తెలిసో, తెలియక చేసిన తప్పులకు జైలు శిక్ష ఎదుర్కొంటున్న ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించడం వల్ల వారిలో మార్పు రావడంతో పాటు ఖైదీల కుటుంబాల్లో ఆనందం నింపాలనే ఆలోచనతో ఖలీఫా నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇందులో జగిత్యాల మండలంలోని కన్నాపూర్‌కు చెందిన మోటం నరేష్‌కు కూడా అవకాశం కల్పించాలని ఇండియన్ కౌన్సులేట్ అధికారి తగు చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ కోరుతున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఉరేసుకొని ఇద్దరు ఆత్మహత్య

వీణవంక: మండంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి మధునయ్య (38) అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం...కొంతకాలంగా మధునయ్య కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఆసుపత్రికి వెళ్లిన తగ్గకపోవడంతో మనస్థాపానికి గురైన మధునయ్య ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దామోదర్‌రెడ్డి తెలిపారు.

చందుర్తిలో...

మండలంలోని జోగాపూర్ గ్రామంలో సంతానం కలగడం లేదని మనోవేదనకు గురైన ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కాదాసు కమలాకర్ (42) అనే వ్యక్తికి మొదటి భార్య చనిపోవడంతో కోరుట్ల మండలం కల్లూరుకు చెందిన పద్మ అనే మహిళతో రెండో వివాహం చేసుకున్నాడు. గతంలో కూడా పిల్లలు కలగడం లేదని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిన కమలాకర్ బుధవారం ఉదయం గ్రామశివారులోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఠాణా నుంచి దొంగ పరారీ

జగిత్యాల టౌన్ : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఓ దొంగ కళ్లుగప్పి పారిపోయినట్లు తెలిసింది. జంబిగద్దె ప్రాంతానికి చెందిన సదరు వ్యక్తి గతంలో ఓ బైక్ దొంగతనం కేసుతో పాటు, ఇటీవల పార్క్ దగ్గర దొంగతనం చేసినట్లు పోలీసులు సీసీ పుటేజీ ద్వారా ఆధారాలు సేకరించారు. ఆయనను అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా, పోలీసుల కళ్లుగప్పి పారిపోయినట్లు తెలిసింది. దీనిపై సీఐ ప్రకాష్‌ను వివరణ కోరగా అలాంటిదేమీ లేదు. దొంగ కాదు.. విచారణ కోసమే తీసుకువచ్చి వదిలిపెట్టామన్నారు.

పెంబట్లలో కలకలం

- దుబ్బరాజన్న ఆలయ ప్రధాన అర్చకుడు ఆత్మహత్యాయత్నం

సారంగాపూర్ : మండలంలోని పెంబట్లలో కలకలం రేగింది. గ్రామంలో ఉన్న దుబ్బరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకునిగా పనిచేస్తున్న శానకొండ కైలాసం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి అడ్డుకున్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శానకొండ కైలాసం చాలాకాలంగా శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకునిగా పని చేస్తున్నాడు. ఆయనకు ఆలయ సమీపంలోనే కొంతభూమి ఉంది. ఇటీవల ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కమిటీ నిర్ణయించగా, దేవాలయానికి ఎదురుగా ఉన్న కొంతభూమిని ఆలయ అభివృద్ధి కోసం ఉచితంగా ఇస్తానని ప్రధాన అర్చకుడైన శానకొండ కైలాసం ముందుకు వచ్చాడు. ఈమేరకు బుధవారం ఆ భూమిలో ఉన్న టేలాలను తొలగించే ప్రక్రియను గ్రామస్థులు చేపట్టారు. లీజుకు తీసుకున్నవారు కొంతగడువు కావాలని కైలాసంను కోరడంతో కొద్దిరోజులు ఆగాలంటూ గ్రామస్థులకు సూచించారు. దీంతో గ్రామస్థులకు, ఆలయ ప్రధాన అర్చకునికి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపం చెందిన ప్రధానఅర్చకుడు కైలాసం బుధవారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా, స్థానికులు గమనించి అడ్డుకున్నారు. ఈ సంఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆటో డ్రైవర్‌కు రెండున్నర నెలల జైలుశిక్ష

కరీంనగర్ క్రైం : మోతాదుకు మించి అధికంగా మద్యం సేవించి ఆటో నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన ఆటో డ్రైవర్‌కు రెండున్నర నెలల జైలు శిక్షను విధిస్తూ కరీంనగర్ కోర్టు బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. కరీంనగర్ ట్రాఫిక్ సీఐ ఎస్ సదానందం తెలిపిన వివరాల ప్రకారం....కరీంనగర్‌లోని కార్ఖనగడ్డ ప్రాంతానికి చెందిన షేక్ యూసుఫ్(28) కు రెండు నెలల 18 రోజుల జైలుశిక్షను విధిస్తూ క రీంనగర్ అడిషనల్ పిడిఎం కోర్టు జడ్జి ఏప్రదీప్ తీర్పు ను వెలువరించారు. కరీంనగర్‌లోని బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఏప్రిల్ నెలలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో షేక్ యూసుఫ్ మద్యం సేవించి ఆటో నడుపుతూ బ్రీత్‌ఎనలైజర్ పరీక్షలో 142 శాతం ఆల్కాహాల్ ఉన్నట్లు దొరికిపోయా డు. ఆ తరువాత అతనికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపరిచిన సందర్భంలో తను మద్యం సేవించలేదని యూసుఫ్ వాదించాడు. దీంతో కేసు వాయిదా నడిండి. ఈకేసులో బుధవారం యూసు ఫ్ హాజరుకాగా వాదనల అనంతరం రెండునెలల 18 రోజుల జైలు శిక్షను విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించారు. ఇలాంటి కేసుల్లో ఇంతవరకు రెండున్నర నెలల శిక్షవిధించటం ఇదే మొదటిదని పోలీసులు తెలిపారు.

బీజేపీ పోరుబాట

● అర్హులందరికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్

● తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

డబుల్ బెడ్‌రూంల ఇళ్ల పథకం, దళితులకు మూడెకరాల భూమి అంశాలను భారతీయ జనతా పార్టీ పోరాట అస్త్రాలుగా ఎంచుకుంటున్నది. ఈ రెండు పథకాల అమలు తీరును ప్రశ్నిస్తూ ప్రజాందోళనలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయంగా బలోపేతం కావాలని వ్యూహం రూపొందించుకున్నది. ఇందులో భాగంగానే కరీంనగర్ జిల్లాశాఖ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో బుధవారం రామంచ నుంచి చిగురుమామిడి తహసీల్ కార్యాలయం వరకు 12 కిలోమీటర్ల పొడవునా పాదయాత్ర నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ పాదయాత్రను ప్రారంభించారు.

● డబుల్ బెడ్‌రూం ఇళ్లపై..

చిగురుమామిడి మండలం రామంచలో 460 కుటుంబాలుండగా, 40 ఇళ్లను మాత్రమే మంజూరు చేసి ఇప్పటి వరకు ఒక్క ఇంటిని కూడా నిర్మించకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఉపకులమైన మాస్టీ కులస్థులకు 40 ఇళ్ల కాలనీ మంజూరు చేస్తామని చెప్పి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కేవలం ఆరు ఇళ్లు కేటాయించారు. మిగతా 34 ఇళ్లు ఇతర కులాల వారికి మంజూరు చేయడంపై ఆ కులస్తులు ఆందోళనబాట పట్టారు. జిల్లా వ్యాప్తంగా 5,284 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు కాగా మూడున్నర సంవత్సరాల్లో కేవలం 279 ఇళ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారు. ఇందులో ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన చిన్నముల్కనూరులో 200 ఇళ్లను పూర్తి చేశారు. ఈ గ్రామంలో కూడా మరో 47 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉన్నది. మంజూరైన ఇళ్లలో ఒక శాతం కూడా పూర్తి కాలేని పరిస్థితి జిల్లాలో నెలకొని ఉన్నది. దీంతో జిల్లావ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది.

● గ్రామ గ్రామాన పాదయాత్రలు..

ఈ అసంతృప్తిని బీజేపీ అనుకూలంగా మలుచుకునేందుకు ఆందోళన కార్యక్రమంగా తీర్చిదిద్దాలని భావించి మహా పాదయాత్రకు రూపకల్పన చేసింది. రామంచ నుంచి రాష్ట్ర రాజధాని వరకు డబుల్ బెడ్‌రూంల ఉద్యమం అనే పేరిట ముందుకు తీసుకపోవాలని జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రణాళిక రూపొందించారు. పలు గ్రామాల నుంచి పాదయాత్రలు నిర్వహించి తహసీల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి అర్హులైన ప్రజలందరి నుంచి డబుల్ బెడ్‌రూంల ఇళ్ల కోసం దరఖాస్తులు సేకరించి తహసీల్దార్లకు అందించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. రామంచలో 200 మంది అర్హులు డబుల్ బెడ్‌రూంల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. రామంచ గ్రామస్థులతోపాటు బీజేపీ కార్యకర్తలు రామంచ నుంచి ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన చిన్నముల్కనూరు మీదుగా చిగురుమామిడి తహసీల్ కార్యాలయం వరకు 12 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. సుమారు 500 మంది ఈ యాత్రలో పాల్గొనగా ఇందులో అత్యధికులు మహిళలే కావడం విశేషం. పాదయాత్రలో ప్రధానంగా కేంద్రం రాష్ట్రానికి విడుదల చేస్తున్న నిధులు, వివిధ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి కేంద్రం 90 వేల ఇళ్ల నిర్మాణాల కోసం ఒక్కొక్క ఇంటికి లక్షా 60 వేల రూపాయల చొప్పున మంజూరు చేస్తే తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల మంజూరు చేయకుండా తన వంతు వాటాగా డబ్బు ఇవ్వకా డబుల్ బెడ్‌రూంల ఇళ్లు పూర్తికాకుండా చేస్తున్నదని ప్రజలకు నొక్కిచెప్పారు. రైతు సమన్వయ సంఘాల పేరిట టీఆర్‌ఎస్ వారితో కమిటీలు వేసి రైతులను భూముల విషయంలో బెదిరిస్తూ తమ చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి చూస్తున్నారని ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు.

● హామీలను విస్మరిస్తున్న ముఖ్యమంత్రి..

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

మహాపాదయాత్రను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆశచూపి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దాన్ని అమలు చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్రం 90 వేల ఇళ్లకు నిధులు విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలను మభ్యపెడుతున్నదని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా వారిని మరోసారి దగా చేసిందని అన్నారు. కేజీ టు పీజీ విద్య ఎక్కడా అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి దత్తత గ్రామాన్ని తమ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడానికి వెళ్తే అప్రజాస్వామికంగా దౌర్జన్యం చేశారన్నారు. దళితులకు డబుల్ బెడ్‌రూంల ఇళ్లేమోకాని కేసీఆర్ మాత్రం కరీంనగర్, గజ్వేల్, హైదరాబాద్‌లో మూడు ఇళ్లు నిర్మించుకొని ప్రజలకు మొండిచేయి చూపించారని ఆరోపించారు. నిరుద్యోగులందరికి కొలువులు ఇస్తామని చెప్పి తన కుటుంబంలోని నలుగురు మంత్రి పదవులు పొందారని ఎద్దేవా చేశారు.

● డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేంత వరకు పోరాడతాం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి: అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేంత వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని బీజేపీ జిల్లా అద్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని రామంచ నుంచి చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయం వరకు దాదాపు 12 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. రామంచకు చెందిన 200ల మంది డబుల్ బెడ్‌రూంల కోసం అర్జీలు పెట్టుకున్న దరఖాస్తులతో పాటు వినతిపత్రాన్ని తహసీల్దార్ గడ్డం సుధాకర్‌కు అందచేశారు. ఆయన మాట్లాడుతూ రామంచలోని దళిత ఉపకులమైన మాష్టి వారికి స్థానిక ఎమ్మెల్యే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామని హమీ ఇచ్చి నెలలు గడిచినా అమలు కాలేదన్నారు. గ్రామానికి మొదట్లో 40 ఇళ్లను మంజూరు చేస్తున్న ట్లు ప్రకటించి డ్రా పద్ధతి ద్వారా ఎస్సీలకు 5, ఎస్సీ లకు 5, మాష్టిన్‌లకు 13, ఎస్టీలకు 2, బీసీలకు 5, ఇతరులకు 2, ఒడ్డెరలకు 2, మరొకొన్ని ఇతరులకు కేటాయించినట్లు అనధికారికంగా ప్రకటించారే తప్ప పూర్తిస్థాయి నేటి వరకు అమలు కాకపోవడం శోచనీయమన్నారు. మాష్టిన్ కాలనీలో నివసిస్తున్న దాదాపు 150-200ల మందికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాద్యాక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొరివి వేణుగోపాల్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, హన్మండ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశం, జిల్లా దళిత మోర్చ అధ్యక్షుడు జేరిపోతుల శంకర్, రాష్ట్ర మహిళా మోర్చ కౌన్సిల్ సభ్యురాలు సుజాతరెడ్డి, రాష్ట్ర నాయకురాలు లక్కిరెడ్డి తిరుమల, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ బసీర్, బీజేపీ మండల అధ్యక్షుడు ముక్కెర సదానందం, దలిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మంద శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శ అచ్చరవీందర్, ఎంపీటీసీ జక్కుల-రవీందర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షరీఫ్, బండి యాదిరెడ్డి, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, విద్యాసాగర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్, మత్సకార్మిక సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూన శంకరయ్య, పైస మల్లయ్య, లక్ష్మణ్, అనిల్, డైఫ్ శ్రీను, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆశలు సజీవం...

● శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న వరద ఉధృతి

● 33.763 టీఎంసీలకు చేరుకున్న నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: వర ప్రదాయినిపై ఆశలు పెరుగుతున్నాయి. మొన్నటివరకు నీరు లేక వెలవెలబోయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం మెల్లమెల్లగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్ట్‌లోకి నీరు వచ్చి చేరుతోంది. మూడు రోజులుగా మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో బుధవారం ప్రాజెక్ట్‌లోకి 40 వేల క్యూసెక్కులకు పైగా నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్ట్ నీటిమట్టం 33.763 టీఎంసీలకు చేరుకుంది. బుధవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి 40,602 క్యూసెక్కుల వరద నీరు రాగా, ఉదయం 6 గంటలకు నీటిమట్టం 32.700 టీఎంసీ (1071.80 అడుగులు)గా ఉంది. మధ్యాహ్నం 11 గంటలకు ఇన్‌ఫ్లో 32,958 క్యూసెక్కులకు తగ్గింది. ఆ తర్వాత కాస్త తగ్గి 30,216 క్యూసెక్కులకు పడిపోయింది. రాత్రి 6 గంటలకు ప్రాజెక్ట్‌లోకి 29,435 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. దీంతో ప్రాజెక్ట్‌లోకి 24 గంటల్లో నాలుగు టీఎంసీల నీటిమట్టం పెరిగింది. మంగళవారం రాత్రి ప్రాజెక్ట్ నీటిమట్టం 29.934 టీఎంసీలు ఉండగా, బుధవారం రాత్రి 6 గంటల వరకు 33.763 టీఎంసీలకు చేరుకుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీ(1091 అడుగులు) లు కాగా, బుధవారం రాత్రి వరకు 33.763 టీఎంసీ (1072.30 అడుగులు)గా ఉంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 35.465 టీఎంసీ(1073.10 అడుగులు)లుగా ఉంది. ఇప్పటివరకు ఈ సీజన్‌లో ప్రాజెక్ట్‌లోకి 28 టీఎంసీల నీరు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు.



శ్రీరాంసాగర్‌లో పెరిగిన నీటిమట్టం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇన్‌సోమ్నియా - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన ఎ/సి - తార్నాక 6.00,9.00

11.15,2.30,6.15,9.30
ఉప్పల్ 10.30,7.30,10.30
కూకట్‌పల్లి 10.00,7.40PM
- అత్తాపూర్ 10.30,7.40
- కాప్రా 7.35PM
- దిల్‌సుఖ్‌నగర్ 6.00PM
ఎ/సి - చింతల్ 2.30 PM
ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15
- మాదాపూర్ 11.00,7.45
- బంజారాహిల్స్ 1.00,11.00
- పంజాగుట్ట 12.00,7.45PM
కూకట్‌పల్లి 10.45,3.50,10.40
బంజారాహిల్స్ 11.00,7.40PM
ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM
ఎ/సి - అమీర్‌పేట్ 11.00,7.30
ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
మల్కాజ్‌గిరి 11.00,5.05PM
అత్తాపూర్ 11.00,5.05PM
ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
కొంపల్లి 10.30,7.30,10.40
ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
ఎ/సి - మియాపూర్ 2.30,6.00
ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
హన్మకొండ 10.25,7.40PM
నిజామాబాద్ 10.30,7.35,10.40
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
దుర్గ ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సాగర్ డీలక్స్ - మెదక్
సంతోష్ - రామాయంపేట
అశోక ఎ/సి - కల్వకుర్తి
అలంకార్ - సూర్యాపేట
వెంకట్రామ - వరంగల్
శాంభవి ఎ/సి - కాజీపేట్
GLOBAL CINEMAS



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
జి.వి.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
కాచిగూడ - 12.35,5.10,10.00PM
ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
11.10, 8.00 తమిళ్: 4.50,10.30
ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
మహాలక్ష్మి - కొత్తపేట 11.15,2.15
పద్మ - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,6.15
- కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
షెహన్ షా - చింతల్ 11.30,2.45
- హన్మకొండ 10.30,4.40,7.05
- నిజామాబాద్ 10.40, 4.40PM
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణీ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట
కిన్నెరసాని - ఖమ్మం
సాయికృష్ణ ఎ/సి - కోదాడ
శాంతి ఎ/సి - కామారెడ్డి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శాంతి ఎ/సి - మర్రిపెడ
సాయికృష్ణ ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల
వెంకటేశ్వర - తొర్రూర్
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శ్రీనివాస ఎ/సి - ఆందూర్
అశోక - నిజామాబాద్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
రాజశ్రీ ఎ/సి - రాయకల్
పద్మనాభ - రాయచూర్
శివ 70 ఎ/సి - గంగావతి
కూడలిసంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
శ్రీలక్ష్మి 70 ఎ/సి - దోర్నకల్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
లక్ష్మి - మహబూబాబాద్
కృష్ణ టాకీస్ - సత్తుపల్లి

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

రేపే బ్రహ్మాండమైన విడుదల



అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.00,6.00,9.00

- ఎన్.టి.ఆర్ గార్డెన్
- ఎ/సి - మాదాపూర్
ఎ/సి - బంజారాహిల్స్
ఎ/సి - పంజాగుట్ట
ఎ/సి - కూకట్‌పల్లి
- బంజారాహిల్స్
ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
ఎ/సి - కూకట్‌పల్లి
CCPL - మల్కాజ్‌గిరి
ఎ/సి - అత్తాపూర్
- సికింద్రాబాద్
ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
జిపిఆర్ - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ - మియాపూర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షెహెన్‌షా - చింతల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ - కరీంనగర్
ఎస్2 ఎ/సి - వరంగల్

కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం
మహేశ్వరి - మహబూబ్‌నగర్
పవన్ ఎ/సి - నిజామాబాద్
మహేశ్వరి - నారాయణపేట్
మయూరి - మంచిర్యాల
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
రంగా 70 ఎ/సి - వనపర్తి
శ్రీమాదవ్ ఎ/సి - ఐజా
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్

శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
కళాంజలి - ఇల్లందు
మమత - కరీంనగర్
బాలాజీ - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - కోదాడ
SVC దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
సుజన ఎ/సి - చిట్యాల
శ్రీనివాస - పెద్దపల్లి
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అచ్చిరెడ్డి - హాలియా
వెంకటేశ్వర - జోగిపేట్
సాయిరాం - రామాయంపేట్
శ్రీనివాస - హుజూర్‌నగర్
వెంకట్రామ - నేరేడుచర్ల
శ్రీనివాస - కద్దాల్
కమల ఎ/సి - భైంసా
బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.00PM
- మాదాపూర్ 5.10PM
- పంజాగుట్ట 10.40PM
- కూకట్‌పల్లి 12.45,10.30
- కూకట్‌పల్లి 2.00PM
- మల్కాజ్‌గిరి 2.05PM
- అత్తాపూర్ 4.00PM
- కొంపల్లి 4.00PM
ఎ/సి - ఉప్పల్ 1.40
ఇసిఐఎల్ - 9.15PM
- బంజారాహిల్స్ 1.50PM
- కూకట్‌పల్లి 1.10PM
- అత్తాపూర్ 10.30
- కాప్రా 1.10
- ఎల్‌బినగర్ 1.30
- మియాపూర్ 2.45PM
శ్రీదేవి - హన్మకొండ
గీతా - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

లక్ష్మీకళా - మూసాపేట్ 2.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్
రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
భారతియ - వర్ధన్నపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయభాస్కర్ - భద్రాచలం
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
మ్యాజిక్ - గోదావరిఖని
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
బాబా - నారాయణపేట్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
VRDఆర్ - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి - సిద్దిపేట

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హార్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ - మూసాపేట్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఫోరం - కూకట్‌పల్లి
సెంట్రల్ - పంజాగుట్ట
ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్
ఎ/సి - అమీర్‌పేట్
జి.వి.కె. - బంజారాహిల్స్

రామకృష్ణ ఎ/సి - వరంగల్
శ్రీకృష్ణ 70 ఎ/సి - సత్తుపల్లి
రంగా 70 ఎ/సి - వనపర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా
మహేశ్వరి - మహబూబ్‌నగర్
లక్ష్మి 70 ఎ/సి - అచ్చంపేట్
తిరుమల ఎ/సి - ఉట్నూరు
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్
బాబా ఎ/సి - నారాయణ్‌పేట్
పవన్ ఎ/సి - నిజామాబాద్
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - నారాయణ్‌ఖేడ్

SWARNA PRODUCTION - 7075702660, 9154578901


సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.45PM
- మాదాపూర్ 8.10PM
- బంజారాహిల్స్ 7.35PM
- పంజాగుట్ట 1.30PM
- కూకట్‌పల్లి 1.45,8.00
- బంజారాహిల్స్ 2.30PM
ఐనాక్స్ ఎ/సి - కాచిగూడ
- అమీర్‌పేట్ 8.00PM
- శామీర్‌పేట్ 7.00PM
- కూకట్‌పల్లి 5.50PM
- మల్కాజ్‌గిరి 2.50PM
- అత్తాపూర్ 5.15PM
ఎ/సి - సికింద్రాబాద్ 12.00PM
- కొంపల్లి 4.50PM
- దిల్‌సుఖ్‌నగర్ 10.40PM
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ఉప్పల్ 1.20PM
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- అత్తాపూర్ 11.00AM
రాధిక ఎ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షెహెన్‌షా ఎ/సి చింతల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- వరంగల్ 1.00,4.10

ఏకదంతాయ విద్మహే






కమాన్ చౌరస్తాలో అర్ధనారీశ్వరుని ఆత్మజుడు




బోయవాడలో...

కార్ఖానగడ్డ చౌరస్తాలో వక్రతుండుడు

సవరన్ స్ట్రీట్‌లో బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపంలో...

సప్తగిరి కాలనీలో గదాధారియై..

మంకమ్మతోటలోని శ్వేతవర్ణ గణపతి


గోదాంగడ్డ భారీ లంబోదరుడు

రామచంద్రాపూర్ కాలనీలో విరాజిల్లుతున్న గణపతికి పూజలు చేస్తున్న భక్తులు

గాంధీ చౌరస్తాలో నీలివర్ణ గణపతి




రాంనగర్‌లో శివపార్వతుల మధ్యలో




టవర్‌సర్కిల్‌లో వెలసిన గణనాథుడు



శివాలయం వీధిలో...

కుర్మవాడ గోకుల్‌నగర్‌లో గణపతి



చొప్పదండి సాయినగర్‌లో..



ప్రకాశంగంజ్‌లో సింహాలపై వినాయకుడు



రాంనగర్‌లో రంగురంగుల గణపతి




కోతిరాంపూర్‌లో...



రజననగర్‌లో వివిధ దేవతామూర్తులతో విలక్షణంగా గణపతి



శాస్త్రీరోడ్‌లో ఘన గణపతి




సైదాపూర్‌లో...



కిసాన్‌నగర్‌లో భారీ సెట్టింగుల మధ్య బాల గణపతి



పాతబజార్ కరీంనగర్ ఒకటో నంబర్ వినాయకుడు



చొప్పదండి గ్రామ పంచాయతీ వద్ద..



చొప్పదండి భక్తమార్కండేయ ఆలయంలో..

విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఆయా మండపాల నిర్వాహకుల సారధ్యంలో నెలకొల్పిన భారీ గణపతి ఆకృతులు చూడముచ్చట గొలుపుతున్నాయి. అభిరుచులు, ఉత్సాహాన్ని బట్టి నిర్వాహకులు ఏర్పాటు చేసిన వివిధ రూపాల్లో ఉన్న గణపతులు జీవకళ ఉట్టి పడేలా దర్శనమిస్తున్నాయి. భక్తులు ఉదయం, సాయంత్రం వేళల్లో తీరికగా ఇంటిల్లిపాది ఆయా గణనాథులను దర్శించుకుంటున్నారు. తమ సెల్‌ఫోన్‌లలో బంధించుకొని మురిసి పోతున్నారు. యువత, పిల్లలైతే అదే పనిగా విగ్రహాలను చూస్తూ ఆనందిస్తున్నారు. కనువిందు చేసే విఘ్నరాజు ఆకృతులివే...

\- కరీంనగర్ కల్చరల్



హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంటలో కొలువుదీరిన గణనాథుడు



టవర్‌సర్కిల్‌లో భారీ సెట్టింగ్



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేలపైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ సీ కిటిల్' ఈ మాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ ఆల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1960



1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : ఉద్యమం
జంతర్‌మంతర్ : 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

రేపే బ్రహ్మాండమైన విడుదల



వరంగల్

లక్ష్మణ్ 70 ఎ/సి - వరంగల్
అశోక 70 ఎ/సి - హన్మకొండ
భవాని 70 ఎ/సి - కాజీపేట
రామ్‌రాజ్ 70 ఎ/సి - నర్సంపేట్
శ్రీనివాస - మహబూబాబాద్
ఆనంద్ 70 ఎ/సి - భూపాలపల్లి
కాకతీయ 70 ఎ/సి - పరకాల
దేవి 70 ఎంఎం ఎ/సి - జనగాం
వెంకటేశ్వర 70 ఎ/సి - తొర్రూర్
శాంతి 70 ఎ/సి - మరిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల 70 ఎ/సి - ములుగు
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డొర్నకల్
మెహర్‌రంగ ఎ/సి - పసర
సూర్య కళామందిర్ ఎ/సి- నెక్కొండ
బాలాజీ 70 ఎ/సి - చేర్యాల
తిరుమల 70 ఎ/సి - పాలకుర్తి
నారాయణ 70 ఎ/సి - హసన్‌పర్తి
మోహన్ 70 ఎ/సి - కేసముద్రం
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
అన్నపూర్ణ 70 ఎ/సి - చేల్పూర్

ఖమ్మం

శ్రీనివాస 70 ఎ/సి - ఖమ్మం
ఆదిత్య 70 ఎ/సి - ఖమ్మం
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
పరమేశ్వరి ఎ/సి- కొత్తగూడెం
వేణుగోపాల్ ఎ/సి- పాల్వంచ
ఉదయ్‌భాస్కర్ ఎ/సి- భద్రాచలం
సాయిబాలాజీ ఎ/సి - సత్తుపల్లి
శ్రీనివాస 70 ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
వెంకటదుర్గా ఎ/సి- అశ్వారావుపేట్
లక్ష్మి శ్రీనివాస ఎ/సి- మధిర
వాసవి 70 ఎ/సి - మధిర
సత్యభాస్కర్ ఎ/సి - మణుగూర్
వాసవి 70 ఎ/సి - వైరా
నరసింహా ఎ/సి - ఎన్కూర్
రఘు పిక్చర్ ప్యాలెస్ - చెర్ల
బాలాజీ 70 ఎ/సి - దమ్మపేట్
జగదాంబ ఎ/సి- వెంకటాపురం
శివం 70 ఎ/సి - సారపాక
దుర్గా 70 ఎ/సి - బోనకల్

కరీంనగర్

తిరుమల ఎ/సి - కరీంనగర్
మమత 70 ఎ/సి - కరీంనగర్
శ్రీరామ 70 ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
నటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్లా
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
శ్రీనివాస 70 ఎ/సి - పెద్దపల్లి
శివరామకృష్ణ ఎ/సి - వేములవాడ
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ ఎ/సి - హుజురాబాద్
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
వెంకటేశ్వర కళామందిర్ - హుస్నాబాద్
అన్నపూర్ణ 70 ఎ/సి - ముల్కనూర్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
సారధి కళామందిర్ - కమలాపూర్
లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి

నిజామాబాద్

నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
దర్శన్ డీలక్స్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
వెంకటేశ్వర ఎ/సి - ఆర్మూర్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
సుదర్శన్ 70 ఎ/సి - భీంగల్
లక్ష్మి 70 ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర 70 ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర 70 ఎ/సి - దర్పల్లి
కృష్ణ 70 ఎ/సి - నందిపేట్
పరమేశ్వరి ఎ/సి - బిచ్కుంద
రామ్‌ప్రతాప్ ఎ/సి - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర ఎ/సి - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - మహబూబ్‌నగర్
సాయిరాజా ఎ/సి - షాద్‌నగర్
వెంకటేశ్వర 70 ఎ/సి - వనపర్తి
శ్రీనివాస 70 ఎ/సి - గద్వాల్
శ్రీరమణ 70 - నాగర్‌కర్నూల్
సాయిరామ్ ఎ/సి - అచ్చంపేట్
మనోహర్ ఎ/సి - నారాయణపేట్
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర ఎ/సి - ఆమనగల్
వెంకటరమణ ఎ/సి - మక్తల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి 70 ఎ/సి - ఐజా
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కోస్గి
వెంకటేశ్వర 70 ఎ/సి - పెబ్బేరు
హైటెక్ 70 ఎ/సి - ఆత్మకూరు
సత్యనారాయణ ఎ/సి- మద్దూరు
రాఘవేంద్ర ఎ/సి- దేవరకద్ర
శ్రీనివాస 70 ఎ/సి - కడ్తాల్

నల్గొండ

పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
వెంకటేశ్వర 70 ఎ/సి - మిర్యాలగూడ
సాయికృష్ణ 70 ఎ/సి - కోదాడ
ఓంకార్ ఎ/సి - భువనగిరి
కిషోర్ 70 ఎ/సి - సూర్యపేట
మనోజ్ 70 ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస 70 ఎ/సి - హుజూర్‌నగర్
అంజిరెడ్డి 70 ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 ఎ/సి - హాలియా
సుజన విమ్యాక్స్ ఎ/సి - చిట్యాల
మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మాల్
వెంకట్రామ ఎ/సి - నేరేడుచర్ల
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
సత్యనారాయణ ఎ/సి - చండూరు
సాయిరామ్ ఎ/సి - పోచంపల్లి
తార 70 ఎ/సి - మోత్కూర్
ఆనంద్ రాయల్ ఎ/సి - దిండి
సాయిరామ్ - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ ఎ/సి - ఆదిలాబాద్
వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
మయూరి ఎ/సి - మంచిర్యాల
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
తిరుమల 70 ఎ/సి - నిర్మల్
కమల 70 ఎంఎం ఎ/సి - భైంసా
వెంకటరమణ - సిరిపూర్‌ఖాగజ్‌నగర్
లక్ష్మి 70 ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సి.సి.సి శ్రీరాంపూర్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు

మెదక్

సాగర్ డీలక్స్ ఎ/సి - మెదక్
మోహన్ ఎ/సి- జహీరాబాద్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట
నటరాజ్/రుక్మిణి - సంగారెడ్డి
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర ఎ/సి - నారాయణఖేడ్
వెంకటేశ్వర ఎ/సి - జోగిపేట
సంతోష్ - రామాయంపేట్
శ్రీనివాస 70 ఎ/సి - దుబ్బాక
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
పావని ఎ/సి - వెల్‌దుర్తి
సంతోష్ ఎ/సి - గజ్వేల్
లక్ష్మి 70 ఎ/సి - శంకరంపేట్

రంగారెడ్డి

లక్ష్మి 70 ఎ/సి - తాండూర్
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
సాయికృష్ణ 70 ఎ/సి - పరిగి
సాయిబాబా ఎ/సి - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల

రాయచూర్

పూర్ణిమా ఎ/సి - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎంఎం ఎ/సి - మాన్వి
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కర్టగి
సవితా 70 ఎ/సి - దేశాయిక్యాంప్
భారత్ 70 ఎ/సి - దేవదుర్గ్
విజయ 70 ఎ/సి - మస్కి

రేపే బ్రహ్మాండమైన విడుదల



గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు
ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789

వసుంధర(భారత్)
ఫోన్ : 2259599
బు.నె : 9440156781
ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

మూడేళ్లు గడిచినా..

- ప్రారంభానికి నోచుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- ఇబ్బంది పడుతున్న గ్రామీణులు
- పీహెచ్‌సీ పరికరాలకు రక్షణ కరువు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కరీంనగర్ రూరల్: గ్రామీణుల వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించినప్పటికీ ప్రారంభం కాకపోవడంతో వైద్యం అందని ద్రాక్షలా మారింది. కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో మూడు సంవత్సరాల కిందట 45లక్షల రూపాయలతో 25 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించారు. ఇప్పటివరకు ప్రారంభానికి నొచుకోలేదు. దీంతో సమీప గ్రామాలైన ఎలబోతారం, జూబ్లిన గర్, నగునూర్, ఫకీర్‌పేట, బహుదూర్‌ఖాన్‌పేట, చెర్లబూత్కూర్ గ్రామస్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు అందుబాటులోకి రాక ఇబ్బందులు తప్పటం లేదు. కేవలం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి కరీంనగర్ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. చామనపల్లిలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో ఇటువైపు గ్రామాలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అనుకున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటి వరకు ప్రారంభానికి నొచుకోవడం లేదు. కేంద్రానికి సంబంధించిన ఖరీదైన పరికరాలను కొనుగోలు చేసి పీహెచ్‌సీలో భద్రపరిచారు. కాని వాటికి రక్షణ కరువైంది. పీహెచ్‌సీ భవనానికి ప్రహరీగోడ, వాచ్‌మెన్ లేకపోవడంతో రక్షణ కరువైంది. ఇది మందుబాబులకు అడ్డగా మారింది. రాత్రి అయితే చాలు ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకవచ్చి మెరుగైన వైద్యం అందించాలని గ్రామీణులు కోరుతున్నారు.

● పీహెచ్‌సీని ప్రారంభించాలి

- గంట శంకరయ్య, సర్పంచ్, చామనపల్లి



గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణం పూర్తి చేసి 3 సంవత్సరాలు గడిచినా అధికారులు ప్రారంభించలేదు. అధికారులు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలి. గ్రామీణులకు వైద్య సౌకర్యాలు కల్పించాలి.

● ఇబ్బంది పడుతున్నాం

- అశోక్, ఎంపీటీసీ, చామనపల్లి



25 పడకల ఆసుపత్రి గ్రామంలో నిర్మించడంతో ఆనందించాం. కాని నిర్మాణం పూర్తి చేసి సంవత్సరాలైనా వైద్య సేవలు అందుబాటులోకి రావడం లేదు. వైద్యం కోసం ఇబ్బంది పడుతున్నాం.

ఎస్‌జీఎఫ్ పోటీలకు అల్ఫోర్స్ బాలికలు ఎంపిక

కొత్తపల్లి: జిల్లా స్థాయి పోటీలలో మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన 9మంది విద్యార్థిలు ఎస్‌జిఎఫ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇందులో షటిల్ బ్యాట్‌మెంటన్‌లో జి అద్భుతి, సిహెచ్ లయ, త్రోబాల్ పి గీతికస్మరని, పి సత్యదుర్గ, జె అఖిల, జి శైలశ్రీ, ఎస్ మల్లిక, బాస్కెట్ బాల్‌లో కె గౌతమి, జి సాక్షిత, కబడ్డీ పోటీలలో ఎస్ ప్రత్యూష ఎంపికయ్యారు. విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి వారిని అభినందించారు.

ప్యారడైజ్ విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి: ఎస్‌జీఎఫ్ క్రీడల్లో రేకుర్తిలోని ప్యారడైజ్ గ్రూప్ ఆఫ్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు 11 మెడల్స్ దక్కించుకున్నారు. అండర్ 17 విభాగంలో లాంగ్ జంపులో కె సాయికుమార్, వై సాత్విక్, వి శ్రీనివాస్‌లు మొదటి, రెండో, మూడో స్థానాల్లో నిలిచారు. వంద మీటర్ల పరుగు పందెంలో కె సాయి కుమార్, ఎ ఉపేందర్, హైజంపులో ఎ ఉపేందర్, వై సాత్విక్ గెలిచారు. షాట్ పుట్‌లో వి శ్రీనివాస్ మూడో స్థానంలో నిలిచాడు. అండర్ 14 విభాగంలో లాంగ్‌జంప్ వంద మీటర్ల పరుగు పందెంలో ఇమ్రాన్, శ్రీనివాస్ ప్రతిభ కనబరచారు. పాఠశాల చైర్మన్ ఫాతిమారెడ్డి విద్యార్థులను అభినందింఆచరు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్స్, ఎఓ, పీఈటీలు జగన్, సద్‌బీర్ సింగ్, నదీమ్ పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి: ఇటీవల పెద్దపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి ఒపెన్ చెస్‌టోర్నమెంట్‌లో మండలంలోని ఎలగందుల గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ 15 విభాగంలో ఎస్ అరవింద్, అండర్ 13లో సిహెచ్ శంకర్ విజేతలుగా నిలిచారు. సిహెచ్ సద్విక, టి శ్రీనిజ,యం అభిరామ్, జె ప్రనయ్ చైతన్య, ఎన్ అక్షయ్ కుమార్ కన్సల్టెంట్ బహుమతులను గెలుచుకున్నారు. వీరిని ప్రిన్సిపల్ వి సరిత, పీడీ ఖాజాబిలు అభినందించారు.

● అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో శశీధర్ బంగారు, దివ్య వెండి, మానస బంగారు, వినీష్ సిల్వర్, విష్ణువర్దన్ కాంస్య పతకాలు సాధించారు.

గ్రామ పంచాయతీ జీతాలు పెంపుపై హర్షం

● ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

కొత్తపల్లి: మండలంలోని సీతారంపూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాల పెంపుపై హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గ్రామ పంచాయతీలో ముగ్గురు కారోబార్‌లు, ఇద్దరు ఎలక్ట్రీషయన్‌లు, 16మంది స్వీపర్లు పని చేస్తుండగా వారికి వారికి కారోబార్‌కు గతంలో 6వేలు ఉండగా 9వేలు పెంచుతూ, ఎలక్ట్రిషన్‌లకు గతంలో 4వేల రూపాయలు ఉండగా ప్రస్తుతం 6.500 రూపాయలకు పెంచారు.

విద్యుత్ దీపాలు అమర్చడం లేదని ఫిర్యాదు

కొత్తపల్లి: మండలంలోని రేకుర్తి గ్రామంలోని విజయపురి కాలనీలోని దళిత వాడలో విద్యుత్ దీపాలు మర్చడం లేదని గ్రామ వార్డు సభ్యుడు అస్తపురం విక్రమ్ ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు పిర్యాదు చేశాడు. కమీషనర్ జిల్లా పంచాయతీ అధికారి ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేసిన కూడా విద్యుత్‌దీపాలు అమర్చడం లేదని ఆరోపించాడు. ప్రస్తుత కార్యదర్శి కూడా తమ కాలనీని పట్టించుకోవడం లేదని ఆరోపించాడు. సమస్యలు పరిష్కరించాలని కోరాడు.

గ్రామస్థులకు కొబ్బరి మొక్కల పంపిణీ

కరీంనగర్ రూరల్: మండలంలోని దుర్శేడ్ గ్రామంలో బుధవారం గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్థులకు వెయ్యి కొబ్బరి మొక్కలతోపాటు 500 టేకు మొక్కలను పంపిణీ చేశారు. ఇంటికి ఒక కొబ్బరి మొక్కతో పాటు 5 టేకు మొక్కలను అందిస్తున్నామని వారు తెలిపారు. మొక్కలను నాటి వాటిని కన్న బిడ్డల్లా సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ వేణుమాధవరావు, వార్డు సభ్యులు సంపత్‌రావు, తిరుపతి, ఎల్లమ్మ, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీరామోజు తిరుపతి, గ్రామ కార్యదర్శి రమేశ్, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాలు

కొత్తపల్లి: మండలంలో పలు గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాల్లో వైభవంగా కుంకుమార్చన పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బావుపేటలో సర్పంచ్ దావ వాణి కమలమనోహర్‌లు పూజలు చేశారు. కొత్తపల్లి మార్కెట్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ వాసాల రమేష్, రుద్ర రాజు, శేఖర్, శివకృష్ణ, అభిలాష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గోనె రవీందర్, ప్రవీణ్, మధు, రాజేందర్, రాజు, నరేష్‌చయంమధు, మారుతి పాల్గొన్నారు. అభ్యోదయ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంకాల అంజమ్మ, శ్రీనివాస్, రాజు, నరేష్, మల్లిఖార్జున్, హనుమాండ్లు, శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.

గోపాల్‌పూర్‌లో...

కరీంనగర్ రూరల్: మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో బుధవారం దాడి సంఘం ఆధ్వర్యంలో గ్రామ మహిళలు కుంకుమార్చనలు, గోపూజ నిర్వహించి అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లయ్య, అర్చకులు మధుసూదనాచారి, ఉపసర్పంచ్ దాడి మల్లయ్య, ఎంపీటీసీ ఉరాడి మంజుల మల్లారెడ్డి, లక్ష్మయ్య, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



శివ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
రాజాడీలక్స్	అర్జున్‌రెడ్డి
సాయికృష్ణ	ఆనందోబ్రహ్మ
తీరందాజ్	ఫిదా
శ్రీ తిరుమల	వీఐపీ-2
మమత	లై

ప్రతిమ మల్టీప్లెక్స్

స్క్రీన్-1:అర్జున్‌రెడ్డి(తె):10.15ఉ, 7.10రా, వీఐపీ-2 (తె):4.35సా, వివేకం(తె): 1.45మ,నేనే మంత్రి(తె): 10.40రా,

స్క్రీన్-2: జయ జానకి నాయక(తె): 11.15ఉ, 5సా,లై(తె): 2.10మ, 10.20రా, ఆనందోబ్రహ్మ (తె): 7.50రా, ఫిదా (తె): 4.40సా,అర్జున్‌రెడ్డి(తె):1.10మ, 10.30రా,


అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208

బ్లడ్ బ్యాంకులు..

సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199 2233077

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	86.00	95.00
విత్‌స్కిన్	136.00	140.00
స్కిన్‌లెస్	170.00	170.00
బోన్‌లెస్	300.00	350.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

రైతు బజార్ ధరలు



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	50.00
బెండకాయలు	40.00
పచ్చి మిర్చి	40.00
బీరకాయలు	40.00
కాకరకాయలు	40.00
ఉల్లి(తెల్లది)	15.00
క్యాబేజీ	30.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	60.00
కూరఅలసంద	30.00
చిక్కుడు కాయ	60.00
కాలిఫ్లవర్	60.00
క్యారెట్	80.00
సొరకాయ(ఒకటి)	20.00
ఆలుగడ్డ	20.00
గంగవాయిలికూర	20.00
చుక్కకూర	50.00
చామగడ్డ	40.00
పాలకూర	40.00
తోటకూర	30.00
కొత్తిమీర	160.00
కీరదోసకాయ	40.00
మటన్(పొట్టేలు)	500.00

పప్పులు

శనగపప్పు	120.00
కంది పప్పు	100.00
పెసర పప్పు	80.00
మినప పప్పు	110.00
గోధుమ పిండి	32.00
గోధుమ రవ్వ	35.00
మైసూర్‌పప్పు	75.00
శనగ పిండి	130.00
చింతపండు	100.00
ఎల్లిగడ్డలు	160.00
అల్లం	60.00
చక్కెర	42.00

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్‌ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200



బులియన్



బంగారం

(24క్యారెట్లు)	30,400
(22క్యారెట్లు)	27,850
వెండి(కిలో)	41,300

ఆ గ్రామంలో అన్ని మట్టి వినాయక విగ్రహాలే

● పర్యావరణ పరిరక్షణకు తీర్మానం చేసిన గ్రామస్థులు ● ఆదర్శంగా నిలుస్తున్న వెలిచాల గ్రామం

రామడుగు: రామడుగు మండలం వెలిచాలలో ఎక్కడా చూసిన మట్టి వినాయక విగ్రహాలే కనబడుతాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నీటి కాలుష్యన్ని నివారించేందుకు గ్రామస్థులు 2015 నుంచి మట్టి విగ్రహాలు ఏర్పాటు చేస్తు ఈకో ఫ్రెండ్లీ మారారు. వెలిచాల గ్రామంలో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చిన సర్పంచ్ వీర్ల నర్సింగరావు ఇదే గ్రామానికి చెందిన జడ్పీటీసీ వీర్ల కవిత ప్యాక్స్ చైర్మెన్ వీర్ల వెంకటేశ్వర్ తెలుపడంతో వారు కూడా అందుకు కావాలసిన సహకారం అందిస్తామని చెప్పి ప్రోత్సహించారు. దీంతో 2015లో గ్రామ సభలో తీర్మానం చేసి గ్రామంలో అందరు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎంపీటీసీ బండపల్లి, యాదగిరి,వార్డు సభ్యులు యువకులు ముందకు వచ్చి మట్టి ప్రతిమలు ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చి గ్రామస్థులను చైతన్య పరుస్తు మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించారు.


వెలిచాలలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు


మొక్కులు చెల్లించుకుంటున్న గ్రామస్థులు

గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు

వీర్ల నర్సింగరావు, సర్పంచ్ వెలిచాల



మూడు సంవత్సరాలుగా గ్రామంలోని మట్టి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నాము. గ్రామస్థులకు ఉచితంగా విగ్రహాలను అందించాం. యువకుల సహకారంతో విజయవంతంగా పూర్తిచేశాం.

గ్రామస్థుల్లో చైతన్యం వచ్చింది

దైవాల వెంకటేష్ గ్రామ యువకుడు



సర్పంచ్ చొరవతో గ్రామంలో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి యువకులు ముందుకు వచ్చారు. గ్రామంలో 26 పెద్ద విగ్రహాలను మట్టివే ఏర్పాటు చేయడం జరిగింది.

పర్యావరణ పరిరక్షణే గ్రామస్థుల ఆశయం

నర్సింహరాజు గ్రామస్థుడు



మట్టి విగ్రహాలను ఏర్పాటు చేస్తే కలిగే ప్రయోజనాలను జీపీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టాడంతో గ్రామస్థులు పర్యావరణాన్ని పరిరక్షించాలని తీర్మానం చేశారు.

జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు నవోదయ విద్యార్థుల ఎంపిక


ఎంపికైన నవోదయ విద్యార్థులు

చొప్పదండి: జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు చొప్పదండి నవోదయ విద్యార్థులు ఎంపికయ్యారు. 26, 27 తేదీల్లో కర్ణాటకలోని షిమోగాలో జరిగిన రీజనల్‌స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలు సెప్టెంబర్ 5 నుంచి అస్సాంలోకి కాజ్రాజావ్‌లో జరుగనుండా రీజనల్ స్థాయిలో అండర్-14, అండర్-17, అండర్-19 ఖో-ఖో జట్ల తరపున ఇక్కడి విద్యార్థులు జాతీయ స్థాయిలో పాల్గొననున్నారు. కాగా జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ మంగతాయారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు. కాగా జాతీయ స్థాయిలో నలుగురు బాలికల విభాగంలో, ఐదుగురు బాలుర విభాగంలో ఖో-ఖో పోటీల్లో పాల్గొననున్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

గంగాధర : గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని పలు వీధుల్లో 14 వ ఆర్థిక సంఘం నిధులతో బుధవారం పలు అభివృద్ధి పనులను ఆ గ్రామ సర్పంచ్ కల్వకోట సవితా దేవి ప్రారంభించారు. గ్రామంలో పారిశుధ్య లోపంతో ప్రజలు అవస్థ పడుతున్నారని డ్రైనేజీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిప్ప లావణ్య, ఉపసర్పంచ్ శ్రీపతి చంద్రశేఖర్, వార్డు సభ్యులు చిందం శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్, చిందం మునీందర్, దూస మధు, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు దేశరాజ్‌పల్లి విద్యార్థి ఎంపిక


లక్ష్మిప్రసన్న

రామడుగు: రామడుగు మండలంలోని దేశరాజ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎ లక్ష్మి ప్రసన్న రాష్ట్రస్థాయి జోడో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రాజమౌళి తెలిపారు. 26 తేదీన కరీంనగర్‌లోని మానేర్ హైస్కూల్ నిర్వహిం చిన జిల్లాస్థాయి (సబ్‌జూనియర్)35 కేజీ విభాగంలో లక్ష్మిప్రసన్న విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎం పికైంది. ఎంఈవో వేణుకుమార్, సర్పంచ్ నక్క శ్రీజ శ్రీనివాస్, ఎంపీటీసీ ఎల్కపల్లి దేవమ్మ మాజీ మార్కెట్ చైర్మెన్ ఎల్కపల్లి లచ్చయ్య, ఉప సర్పంచ్ వంచ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మ్యాన మురళీధర్, ఎస్ఎంసీ వీసీ గజ్జెల మహేష్ తదితరులు అభినందించారు.

సమస్యల పరిష్కారానికి జాగృతి దోహదం


జాగృతి విద్యార్థి విభాగంలో చేరిన యువకులు

గంగాధర : విద్యార్థులు ఎదుర్కొనే సమస్యల సాధనకు జాగృతి దోహదపడుతుందని జాగృతి విద్యార్థి విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి మ్యాక వినోద్ అన్నారు. గంగాధర మండలం రంగారావుపల్లె గ్రామంలో బుధవారం జాగృతి విద్యార్థి విభాగంతో విద్యాభ్యాసం చేసే యువకులకు వినోద్ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, అనిల్, మధు యువకులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ఐ క్రీడలు ప్రారంభం


క్రీడాకారులతో ప్రధానోపాధ్యాయులు

చొప్పదండి: మండలస్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి. చొప్పదండి జడ్పీ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో పోటీలను ప్రధానోపాధ్యాయురాలు కరుణ ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 300 మంది బాలురు పోటీలకు హాజరయ్యారు. ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ కన్వీనర్ దామెర కొండల్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, నిరంజన్, వి సూర్యప్రకాశ్, డి సత్యానంద్, రాజ్‌కుమార్, శంకర్, శంభయ్య, స్వప్న, గంగరాజు, పాల్గొన్నారు.

పత్తికొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి


మార్కెట్ కమిటీ సమావేశంలో నాయకులు

రామడుగు: గోపాల్‌రావుపేట మార్కెట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఏఎంసీ చైర్మెన్ పూడూరి మణెమ్మ తెలిపారు. గోపాల్‌రావుపేటలో మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ పత్తి, కందుల కొనుగోలు కేంద్రాలులేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడానికి మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే బొడిగె శోభ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీని వాస్‌రావు సూపర్‌వైజర్ రాజేశం డైరెక్టర్లు శంకర్, శ్రీపా లిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అజీజ్, ఎర్ర రాములు, అంజయ్య, మల్లేశం, గంగయ్య, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాలలో కుంకుమ పూజలు

చొప్పదండి: చొప్పదండి మండలంలోని వినాయక మండపాల వద్ద బుధవారం కుంకుమపూజలను నిర్వహించారు. చొప్పదండిలో రెడ్డి సంఘం, పాత గ్రామ పంచాయతీ దగ్గర కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. రుక్మాపూర్‌తోపాటు పలు గ్రామాల్లో కుంకుమ పూజలు నిర్వహించారు. ఆర్నకొండలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపంలో 151 పలహారాలతో నైవేద్యం సమర్పించారు.



కష్ట పడి కాదు.. ఇష్ట పడి చదవాలి

● డాక్టర్ టి వేణుగోపాల్‌రెడ్డి

గంగాధర : విద్యార్థులు కష్ట పడి కాదు ఇష్టంతో చదివితే రాణిస్తారని వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ టి. వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. వివేకానంద హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సక్సెస్ సాధించడానికి ఆత్మవిశ్వాసం, పట్టుదలే ఆయుధమని అన్నారు ప్రతి విద్యార్థి ఏదో ఒక ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని విద్యాభ్యాసాన్ని సాగిస్తే గోల్ చేరడం ఖాయమనే విషయాన్ని గుర్తెరగాలని సూచించారు. వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ పి లక్ష్మారెడ్డి, హెచ్ఎంలు ఉషారాణి, నర్సింగారావు, అనంతరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణేశ్ మండపాల వద్ద అన్నదానం

గంగాధర : మండలంలోని పలు గ్రామాల్లోని గణేశ్ మండపాల వద్ద బుధవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆచంపల్లి, కొండాయపల్లి, ర్యాలపల్లితోపాటు పలు గ్రామాల గణేశ్ మండపాల వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

రామడుగులో

రామడుగు: రామడుగులో నేచర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మెడిపల్లి సత్యం ఎస్ఐ నరేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గోపాల్‌రావుపేటలో ఎస్సీకాలనీలో సిద్దివినాయక యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు అమిరిసెట్టి సుధాకర్, బండపల్లి బాపురాజు, అశోక్, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీ సమావేశం

చొప్పదండి: చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సేవల గురించి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూం రెడ్డి, జడ్పీటీసీ సాంబయ్య, రుక్మాపూర్ సర్పంచ్ కర్రె శ్రీనివాస్, వైద్యులు చంద్రశేఖర్, శ్రీకర్, బందు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

రామడుగు: తాగునీటి సమస్య పరిష్కరానికి చర్యలు తీసుకుంటానని సర్పంచ్ దాసరి సత్తమ్మ అన్నారు. గోపాల్‌రావుపేటలో రక్షిత మంచి నీటి బావిలో జీపీ నిధులతో సైడ్ బోర్‌ను ఏర్పాటు చేశారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS **రామకృష్ణ** 70 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

పద్మావతి సినీప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

PRASADS 11.45,1.30,2.30,5.15,8.00,10.00,10.45
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinepolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
TIVOLI సికింద్రాబాద్ 11.30,1.30,7.40,10.40

Cine Planet కొంపల్లి 10.40,4.30,10.20
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఉప్పల్ 10.50,4.40,10.40
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.00
ASIAN అత్తాపూర్ 10.40,1.50,7.40,10.40
ASIAN RADHIKA రాధిక - కాప్రా 10.30AM &10.40PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
మియాపూర్ 11.30AM &9.30PM
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా సినిమా ఎ/సి - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
శ్రీసాయిరాజా 70 - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి 70 ఎంఎం - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
యాకుత్ మహల్ డీలక్స్ - యాకుత్‌పుర 12.00,3.00,6.30,9.30

సెన్సేషన్ ఇన్‌సోమ్నియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00

S2 సినిమాస్ (వరంగల్) - శ్రీదేవి (నిజామాబాద్) - SVC ప్రతిమా మల్టీప్లెక్స్ (కరీంనగర్)
శ్రీగణేష్ (ఆదిలాబాద్) - శ్రీకృష్ణ (మహబూబ్‌నగర్) - శివ శక్తి (తాండూర్)
శెట్టి మల్టీప్లెక్స్ (గుల్బర్గ) - మిరాజ్ సినిమాస్ (గుల్బర్గ) - ముక్తా A2 (గుల్బర్గ)
మినీ దీపక్ (బీదర్) - SNT (రాయచూర్) - అమర్ (బాల్కి) - అమర్ (గంగావతి)
సాయి చిత్ర (హుమ్నాబాద్) - వెంకటేశ్వర (భసవకళ్యాణి)

INDRA FILMS RELEASE



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- మూసాపేట్ 2.40,9.00
ASIAN - కూకట్‌పల్లి 1.40,10.25
ASIAN అత్తాపూర్ 1.15,10.20
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM
ASIAN - ఉప్పల్ 10.50,4.40,7.25
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15
PVR మాదాపూర్ - 10.40PM
PVR పంజాగుట్ట - 4.00PM

PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM
INOX బంజారాహిల్స్ - 7.05PM
INOX కాచిగూడ - 2.05PM
అమీర్‌పేట్ - 1.40PM
Cinepolis కూకట్‌పల్లి - 7.40PM
Cinepolis మల్కాజ్‌గిరి - 4.30PM
Cinepolis అత్తాపూర్ - 4.30PM
TIVOLI - 1.20,7.00,10.15
కొంపల్లి 1.10,7.25PM

దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
ASIAN హన్మకొండ 7.40, 10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
- వరంగల్ 12.10,3.35,6.45PM
ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM
సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR - 2.00PM
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM
ASIAN - 4.40PM
ASIAN - 1.40,7.30
ASIAN RADHIKA - 7.40PM

ASIAN - 10.40, 1.40,7.25PM
Cine Planet - 1.20
MULTIPLEX - 10.15PM
GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM

11.15,6.15
ASIAN - 10.40, 4.30,10.25PM
- 4.30,10.25
- 12.10, 3.15,6.25,9.40

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

సూపర్ హిట్ బొమ్మ... 2వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
అమీర్‌పేట్ - 1.40,7.40
ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinepolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinepolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinepolis ఎ/సి - 1.30,10.20

Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 **షెహన్ షా** - హెచ్ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
ఇంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి

జెమిని కాంప్లెక్స్- వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ

విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట
వెంకటేశ్వర - నల్గొండ
రంగా 70 ఎ/సి - వనపర్తి
భవాని 70 ఎ/సి - పరిగి
కేజేఆర్ ఎ/సి భువనగిరి

విమల్ ఎ/సి - సిరిసిల్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
మహేశ్వరి - నారాయణ్‌పేట్
కళాంజలి ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటేశ్వర - దేవరకొండ



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి
- అమీర్‌పేట్
Cinepolis - కూకట్‌పల్లి
Cine Planet - కొంపల్లి

అలంకార్ - సూర్యాపేట
లక్ష్మి - శంకరంపేట్
తిరుమల - గజ్వేల్
శ్రీనివాస - ఆమన్‌గల్
విశ్వరూప - కొత్తగూడెం
ASIAN **శ్రీదేవి** - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** - నిజామాబాద్
వెంకటేశ్వర - మర్రిపెడ
వెంకటేశ్వర - తిరుమలగిరి

'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత ఎవరు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన 'నంగ్‌తాంగ్ తంపక్' గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజేరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?
ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా



11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. 'గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు'గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ 'విస్తారా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లొహాని

22. ఒడిశా ప్రభుత్వం అందించే 'బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్'ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం 'జండర్' ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి 'విదేశీభవన్'ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన 'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత?
ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ



33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. 'జార్'లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆరోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ధతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్

అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు

వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి

విభాగం: జూనియర్ సైన్స్

అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.

ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్ఇ) నిర్వహిస్తుంది.

స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఏ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)

పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న

ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.

స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఏఓ, ఐఎన్‌బిఓ, ఐఎన్‌సిహెచ్ఓ, ఐఎన్‌జెఎస్ఓ, ఐఎన్‌పిహెచ్ఓ)

స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.

పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు

వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ

కాలవ్యవధి: 24 వారాలు

కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్

కోర్సు వ్యవధి: 24 వారాలు

కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు

కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు

కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి

వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

20 కరీంనగర్

గురువారం ○ 31- 8 -2017

సెప్టెంబర్ 2న
బొవెరా కవితా పురస్కార ప్రదానం

- ఆంధ్రజ్యోతి సంపాదకుడు శ్రీనివాస్ స్మారకోపన్యాసం
- డాక్టర్ సుద్దాలకు బొవెరా కవితా పురస్కార ప్రదానం
- స్పీకర్ సిరికొండతో పాటు ప్రముఖుల రాక



సమావేశంలో మాట్లాడుతున్న బోయినిపల్లి హన్మంతరావు

కరీంనగర్ కల్చరల్: విశ్వబంధు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బోయినపల్లి వెంకట రామారావు 97వజయంతి, సారస్వత జ్యోతి మిత్ర మండలి స్థాపనాదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు కరీంనగర్ బొవెరా భవన్‌లో బొవెరా కవితా పురస్కార ప్రదానం బొవెరా స్మారకోపన్యాసం ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థల అధ్యక్షుడు బోయినపల్లి హనుమంతరావు తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ఈయేడు కవి, సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజకు పురస్కారం కింద 10వేల రూపాయల నగదు, సన్మానపత్రం అందజేస్తామని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకుడు కె శ్రీనివాస్ బొవెరా స్మారకోపన్యాసం ఉంటుందని, రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షుడు దేవులపల్లి ప్రభా కరరావు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర శాసనసభా స్పీ కర్ సిరికొండ మధుసూదనాచారి, అతిథులుగా బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు,ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పులఈశ్వర్, జడ్పీచైర్‌పర్సన్ తులఉమ, అమరు వీరుల స్థూప రూపశిల్పి, సృష్టి కర్త ఎక్కా యాదగిరిరావు, ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న హాజరవుతారని అన్నారు. సారస్వత జ్యోతి మిత్రమండలి ప్రజా సారస్వత జ్యోతి మిత్రమండలిగా మార్చి జనానికి అనుసంధానం చేస్తామని త్వరలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో సారస్వత జ్యోతి త్రైమాసిక పత్రికను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. బొవెరా సంస్థలు, ఈ పత్రిక కరీంనగర్ రచయితలందరికీ ఒక మంచి వేదిక అవుతాయని శతజయంతి వరకు స్మారకోపన్యాసాల సంకలనం తెస్తామని అన్నారు.ఇకనుంచి ఎక్కడైనా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో క్రియాశీలకంగా ముందుకు సాగుతామని అన్నారు. కార్యక్రమానికి కవులు, రచయితలు,సాహిత్య అభిమానులు,కళాకారులు, స్వాతంత్ర్య సమరయోధులు, బొవెరా అభిమానులు హాజరై విజయతంతం చేయాలని పిలుపునిచ్చారు.

వినాయక నిమజ్జనానికి దారేదీ..?



గుంతలమయమైన నిమజ్జనానికి వెళ్లే రహదారి

తిమ్మాపూర్: సెప్టెంబర్ 3వ తేదీ నిర్వహించే వినాయక నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. దానిలో భాగంగా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ వద్దనున్న కాకతీయ కెనాల్‌లో ఎప్పటిలాగే వినాయక నిమజ్జనానికి ఏర్పాట్ల ప్రక్రియ ప్రారంభించారు అధికారులు. అక్కడి వరకు బాగానే ఉన్న అల్గునూర్ నుండి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సు పాఠశాలకు వెళ్లే మార్గం నుండి కాకతీయ కెనాల్‌లో నిమజ్జనానికి వెళ్లే మార్గం అధ్వాన స్థితిలో ఉంది. గుంతలు, గుంతలు కంకరతేలి ఉన్న రోడ్డు వినాయక నిమజ్జనానికి వచ్చే గణనాథుడికి స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు మిషన్ భగీరథ పనులు జరుగుతున్నా ఈ మార్గంలో వినాయకులతో నిమజ్జనానికి వచ్చే వాహనాలకు ఇబ్బందులు తప్పవనే చెప్పాలి. దారి పొడవునా విద్యుత్ దీపాలు కూడా లేవు. వినాయక చవితి ప్రారంభమైన నాటి నుంచి గణేశ్ నిమజ్జనం ఏర్పాట్ల కోసం నిత్యం అధికారులు ఈ కాకతీయ కెనాల్ వద్దకు వచ్చి నిమజ్జనానికి చేయబోయే ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉంటారు. దీనిలో భాగంగా బుధవారం రోజున అల్గునూర్‌లోని కాకతీయ కెనాల్ వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్‌లు ఈ మార్గం నుండే వచ్చారు. మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయని, మిషన్ భగీరథ వారు రోడ్డును బాగు చేస్తామని తెలిపినట్లు తహసిల్దార్ కలెక్టర్‌కు తెలిపారు. కాబట్టి గణేశ్ నిమజ్జనానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. రోడ్డు వేసినా వర్షం వల్ల పడైతే పరిస్థితి ఏంటని, నిమజ్జనానికి ఏ విధంగా చేయాలనే దానిపై జిల్లా యంత్రాంగం ఆలోచిస్తుంది. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డు మరమ్మతులు చేసి దారి పొడవునా విద్యుత్ దీపాలు ఏర్పాట్లు చేసి గణేశ్ నిమజ్జనానికి సజావుగా జరిగేటట్లు చూడాలి.

నగరంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



ఫ్లాగ్ మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న సీపీ కమలాసర్‌రెడ్డి



కవాతు చేస్తున్న పోలీసులు

కరీంనగర్ క్రైం :గణేశ్ నవరాత్రులు, బక్రీద్ పండుగల సందర్భంగా పోలీసులు నగరంలో బుధవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభించారు. కోర్టు చౌరస్తా నుండి ప్రారంభమైన పోలీసుల కవాతు మంచిర్యాలచౌరస్తా, గాంధీరోడ్, రాజీవ్ చౌక్,టవర్ సర్కిల్, తెలంగాణ అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహం, బస్టాండ్‌ల మీదుగా పోలీసు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంది. ఈసందర్భంగా సీపీ వీబీ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ గణేశ్ నవరాత్రులు, బక్రీద్‌ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులు ప్రజలతో సున్నితంగా వ్యవహరించాలని చెప్పారు. క్రమశిక్షణతో మెదులుతూ అంకితభావంతో విధులను నిర్వహించాలని అన్నారు. యూనిఫారం ధరించిన పోలీసులపై అన్నివర్గాల ప్రజల దృష్టి ఉంటుందని పేర్కొన్నారు. ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశామని చెప్పారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా మధ్యాహ్నం వరకు విగ్రహాలు ఊరేగింపునకు బయల్దేరేలా మండపాల వద్ద విధుల్లో ఉన్న పోలీసులుచర్యలు తీసు కోవాలని అన్నారు. మండపాల వద్ద విధుల్లో ఉన్న పోలీసులు విగ్రహంతోపాటు రావాలని చెప్పారు. ఊరేగింపు సందర్భంగా వాలంటీర్లు, శాంతి కమిటీల సభ్యుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఎంపిక చేసిన నిమజ్జనం ప్రాంతాల్లో 14 క్రేన్లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఏసీపీ జె రామరావు, సీఐలు తుల శ్రీనివాసరావు, సదానందం, ఆర్ఐ గంగాధర్‌తో పాటు పోలీసు అధికారులు, 500 మంది వివిధ విభాగాలకు చెందిన పోలీసులు ఈ కవాతులో పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం

- నిమజ్జన ఏర్పాట్లను కోసం పరిశీలించిన కలెక్టర్, సీపీ



కొత్తపల్లి చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్ల కోసం పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

కొత్తపల్లి: ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్‌సర్ఫరాజ్ అహ్మద్ అధికారులకు సూచిం చారు.బుధవారం మండంలోని చింతకుంట ఎస్సారెస్పీ కెనాల్, కొత్తపల్లి పెద్దచెరువు వద్ద కలెక్టర్ సర్ఫరాజ్‌అహ్మద్‌తో పాటు సీపీకమలాసన్ రెడ్డి, నగర పాలక సంస్థ కమీషనర్ శశాంక్‌లతో కలిసి సందర్శించి నిమజ్జన ఏర్పాట్లపై అడిగి తెలసుకున్నారు. ఈసందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనానికి చెరువు నిం పేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఆర్ఎస్పి నీటిని విడుదల చేస్తుండగా చింతకుంటలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో రూరల్ ఎసీపీ తిరుపతి, ఆర్డీవో రాజాగౌడ్, తహశీల్దార్ రాజేందర్‌రావు, ఎంపీపీ వాసాల రమేష్, ఉప సర్పంచ్ కనకారెడ్డి, జెడ్పీ కోఅప్షన్ సభ్యుడు జమీలొద్దీన్, వార్డు సభ్యులు మొండయ్య పాల్గొన్నారు.

మానకొండూరు చెరువును పరిశీలించిన కలెక్టర్, సీపీ

మానకొండూర్ : గణేశ్ నిమజ్జనాన్ని భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. మానకొండూర్ చెరువును బుధవారం కలెక్టర్‌తో పాటు కరీంనగర్ కమీషనర్ కమలాసన్‌రెడ్డి పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 3న జరిగే గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు.మానకొండూర్ చెరువులోకి ఎల్‌యండి నీరును కాకతీయ కెనాల్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. చెరువు వద్ద ముళ్ళ చెట్లను తొలగించి కట్టకిరువైపుల బారికేడ్లను నిర్మించి, మంచి నీరు, విద్యుత్ అలంకరణ చేయడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా కట్టమీద మూడు భారీక్రేన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలకు నోడల్ అధికారులను ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు సౌకర్యాలు సమకూరుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సీపి కమలాసన్ రెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్, రూరల్ ఏసిపి తిరుపతి, నోడల్ అ ధికారి వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ సుగుణాకర్, తిమ్మాపూర్ సీఐ పాల్గొన్నారు.

కాకతీయ కెనాల్ పరిశీలన

తిమ్మాపూర్: మండలంలోని అల్గూనూర్ వద్దనున్న కాకతీయ కెనాల్ వద్ద జరిగే గణేశ్ నిమజ్జన ప్రదేశాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, పోలీస్ కమిషనర్ వీబీ కలాసన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనానికి కలిసిన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని అన్నారు. నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా లైటింగ్, బారికేడ్లు, సానిటేషన్ తదితర పనులకు సంబంధించి పనులు మొదలయ్యాయని, నిమజ్జనం త్వరగా పూర్తి అవడానికి 14 క్రేన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనానికి ఒకరోజు ముందు పనులు పూర్తవుతాయని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్, ఆర్అండ్‌బి, రెవెన్యూ, పోలీస్ విద్యుత్ శాఖల సమన్వయంతో కలెక్టర్ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గణేశ్ నిమజ్జనం, బక్రీద్, ఈ రెండు పండుగలు కూడా శాంతియుతంగా జరిగేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ మెగా ఈవెంట్‌లో వెయ్యిమంది అధికారులు, సిబ్బంది, బయటి నుండి 500 మంది మొత్తం 1500 మందిని ఈ బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు.

అయ్యో తల్లీ..



ఏమి తెలియనట్లు కూర్చున్న భార్య లక్ష్మి (ఇన్‌సెట్లో భర్త మృతదేహం)

చిగురుమామిడి: వరికోలు భిక్షపతి(50).. చిగురుమామిడి మండలం నవాబ్‌పేటకు చెందిన రైతు.. తన కున్న 20 గుంటల తో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు.. ఆయనభార్య లక్ష్మికి కొన్నిరోజులుగా మానసిక స్థితి సరిగా ఉండడం లేదు..ఎన్నిఆసుపత్రుల్లో ఆరోగ్యం కుదుటపడలేదు..బుధవారం వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన భిక్షపతి ఒక్కసారిగా కుప్పకూలాడు.. చుట్టుపక్కలవారు వచ్చి చూసేసరికే మృతి చెందాడు..ఆయన మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు..తన భర్త మృతి చెందిన విషయాన్ని తెలుసుకోలేని లక్ష్మి ఎప్పటిలాగే అందరితో నవ్వుతూ మాట్లాడింది.. కుటుంబసభ్యులు రోదిస్తుంటే తనకేమీ పట్ట నట్టు కూర్చింది..ఆమె పరిస్థితిని చూసి గ్రామస్థులు కంటతడిపెట్టారు..